RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపే

## ప్రధాన ధ్యేయం




దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'పై

## కీలక ప్రకటన!

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :27 | సోమవారం 27 అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in

# ఏం చేసిందని కాంగ్రెస్‌కు ఓటెయ్యాలి?



**హైదరాబాద్:** కాంగ్రెస్ ఏం చేసిందని.. హస్తం పార్టీకి ఓటు వేయాలని ప్రశ్నించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బీజేపీ బీ టీమ్ అంటూ మాపై నిందలు వేసి.. కాంగ్రెస్ నేతలు మాత్రం దోస్తీ చేస్తారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ అంతర్జాతీయ ఖ్యాతి పొందింది అని చెప్పుకొచ్చారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా మాజీ మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి షేక్‌పేట డివిజన్ పర్యటించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..'2014 నుంచి పదేళ్లలో హైదరాబాదును ఎంతో అభివృద్ధి చేశాం. 2014 కంటే ముందు ప్రతి అపార్ట్‌మెంట్ ముందు జనరేటర్లు ఉండేవి బీఆర్ఎస్ వచ్చిన తర్వాత 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం ద్వారా జనరేటర్లు మాయమయ్యాయి. గంగా-జమున తహసీబ్ సంస్కృతి ఉన్న ఇక్కడ ఎప్పుడు మతకల్లోలాలు జరగలేదు. పదేళ్ల పాలనలో అందరూ ప్రశాంతంగా జీవించారు. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫాలు, క్రిస్టమస్ గిఫ్టులు అందించాం. కేసీఆర్ హిందు. ఆయన ఎన్నో యాగాలు చేశారు. అయినా ప్రతి మతాన్ని గౌరవించారు. కొత్త సచివాలయం నిర్మించినప్పుడు అక్కడ ఒక మజీద్, ఒక చర్చి, ఒక దేవాలయం నిర్మించారు. ఆయన సెక్యులర్ లీడర్ అనే దానికి ఇది ఒక నిదర్శనం. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలో ఒకసారి ఆలోచించాలి. ఏం చేశారని వారికి ఓటేయాలి?. ప్రజలు ఆదరించే వ్యక్తిని కొన్ని పార్టీలు ఏదో ఒక సాకుతో ఆదరణ లేకుండా చేస్తాయి. బీజేపీతో బీ టీమ్ అని మాపై నిందలు వేస్తారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్లు నడిస్తే వ్యతిరేకించే రాహుల్ గాంధీ హైదరాబాదులో బుల్డోజర్లను ఎందుకు వ్యతిరేకించడం లేదు?. కేంద్రంలో సీబీఐపీ బీజేపీ తొత్తు అని రాహుల్ గాంధీ ఆరోపిస్తారు. ఇక్కడి కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టును ఎంక్వయిరీ చేయమని సీబీఐకి అప్పగిస్తుంది.వక్ఫ్ బిల్లును మొదటిసారిగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కోసం జీవో తెచ్చింది. బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా వక్ఫ్ బిల్లును అమలు చేసేందుకు తొందర పడలేదు.

'జూబ్లీహిల్స్‌లో గెలుపు మాదే.. మంచి మెజారిటీతో

# గెలుస్తాం'



**కొన్ని చోట్ల కార్పొరేషన్ ఛైర్మన్లకూ ఇచ్చే అవకాశం**

**అత్యధికంగా కొత్త తరానికే పగ్గాలు**

**జూబ్లీహిల్స్‌లో మంచి మెజార్టీతో గెలుస్తాం**

**'మంత్రుల పంచాయితీ'పై కేసీ.. సీఎంను అడిగారేమో తెలియదు..**

**కవిత పూర్తి నిజాలు చెప్పాలి.. ఆమె ఎవరో వదిలిన బాణం కావచ్చు**

**ఢిల్లీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యలు**

**బీసీలకు మేం పార్టీపరంగా 42% సీట్లు ఇచ్చినా.. ప్రత్యర్థి పార్టీలు ఇవ్వకపోతే దానికి విలువ ఉండదు. అందుకే రిజర్వేషన్లకు చట్టబద్ధత కోసం పోరాడుతున్నాం. మధ్యప్రదేశ్‌లో 72% రిజర్వేషన్లు అమలు చేస్తామంటున్న భాజపా.. రాష్ట్రంలో ఎందుకు అడ్డుపడుతోందో తెలియదు.**

దిల్లీ: "జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ మంచి మెజార్టీతో గెలుస్తుంది. ఆ నియోజకవర్గంలో 70% ప్రాంతంలో మురికివాడలు, మధ్యతరగతి ఆవాసాలే ఉన్నాయి. అక్కడి ప్రజలంతా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందుతున్నారు. మా అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు 15 ఏళ్లుగా ప్రజలతో సత్సంబంధాలున్నాయి. కాంగ్రెస్‌ను బలపరిస్తే ప్రజలకు సంక్షేమం సంపూర్ణంగా అందుతుంది" అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. డీసీసీ అధ్యక్షుల ఎంపికపై చర్చించేందుకు దిల్లీకొచ్చిన ఆయన ఆదివారం తెలంగాణభవన్‌లో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ వివిధ అంశాలపై స్పందించారు. ఆ వివరాలు ఇలా...

**ఎమ్మెల్యేలకు డీసీసీ.. జోడు పదవుల కిందికి రాదు..**

"ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన నియోజకవర్గంలో జాబ్‌మేళా కారణంగా.. డీసీసీలపై ఏఐసీసీ నాయకులతో సమావేశానికి రాలేకపోయారు. ఆయన తన అభిప్రాయాన్ని ప్రత్యేకంగా అధిష్ఠానానికి పంపుతారు. ఏఐసీసీ మార్గదర్శకాల ప్రకారం 50%కి పైగా పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కుతాయి. ఇందులో అత్యధికంగా కొత్త తరం నాయకులే వస్తారు. కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లనూ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీమణి, ఎమ్మెల్యే పద్మావతి డీసీసీ పదవికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. ఇలాంటి పేర్లపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. వారిద్దరూ 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నందున ఒకే కుటుంబానికి రెండు పదవులన్న సిద్ధాంతం వర్తించదు. కోమటిరెడ్డి సోదరులు కూడా అంతే. ఎమ్మెల్యేలకు డీసీసీ ఇవ్వడం.. జోడు పదవుల కిందికి రాదు. ప్రస్తుతం ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేల పేర్లు డీసీసీలకు పరిగణనలో ఉన్నాయి. అందరం హైకమాండ్ రాడార్‌లో ఉన్నాం..

మంత్రుల పంచాయితీ గురించి కేసీ వేణుగోపాల్.. సీఎంను అడిగారేమో నాకు తెలియదు. కొండా సురేఖ కుమార్తె కులాల గురించి మాట్లాడటం సరికాదు. ఆమె మాటలను పట్టుకుని కేటీఆర్, హరీశ్‌రావు మా పార్టీని నోటికొచ్చినట్లు విమర్శించారు. పోలీసులు సుమంత్ అనే వ్యక్తిని వెతికే క్రమంలో కమ్యూనికేషన్ గ్యాప్ కారణంగానే అక్కడికి వెళ్లారు తప్ప.. మంత్రి సురేఖ ఇంటిని లక్ష్యంగా చేసుకోలేదు. అది మంత్రి అధికార నివాసం కాదు. ఈ వివాదంపై అధిష్ఠానానికి వివరణ పంపాం. నాతో సహా అందరూ హైకమాండ్ రాడార్‌లో ఉన్నారు. ఎవరు తప్పు చేసినా చర్యలుంటాయి.

**మెట్రోను పట్టించుకోని కిషన్‌రెడ్డి, సంజయ్**

మతపరమైన వివాదాలతో తప్ప.. సొంతంగా చేసిన పనులు చెప్పి ఓట్లు అడిగే సత్తా భాజపాకు లేదు. మెట్రో రైలు ప్రాజెక్టు హైదరాబాద్‌కు ఎంతో అవసరమైనా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దాని గురించి మాట్లాడటం లేదు. తమిళనాడులో రాష్ట్ర సమస్యలపై అన్ని పార్టీలూ ఒక్కటై పోరాడుతున్నాయి. కానీ మన దగ్గర అలాంటి ధ్యాస లేదు. గుజరాత్‌లోని భాజపా ప్రభుత్వం సబర్మతి ఆధునికీకరణలో ఇళ్లు కోల్పోయిన వారికి ఎలాంటి పునరావాసం కల్పించలేదు.



## భాజపా ఎంపీలు రాజీనామా చేస్తే బీసీలకు రిజర్వేషన్లు ఖాయం

**మైనార్టీ ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారులో ఆ సామాజిక వర్గానికి చెందిన మంత్రి లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో తాను ఏ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడం లేదన్నారు.**

నిజామాబాద్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కాలంటే రాష్ట్రంలోని భాజపా ఎంపీలు రాజీనామా చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. 'జనం బాట'లో భాగంగా ఆదివారం నిజామాబాద్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. రిజర్వేషన్ల సాధనకు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ రాజీనామా చేస్తే బీసీల ఆరాధ్య దైవంగా నిలిచిపోతారని ఆమె వ్యాఖ్యానించారు. తనపై, తన కుటుంబంపై ఓ భాజపా ఎంపీ విమర్శలు చేశారని, త్వరలోనే ఆయన అవినీతిని బయట పెడతానని హెచ్చరించారు. తనకు కాంగ్రెస్ మద్దతు ఉందనే ప్రచారం అవాస్తవమని కొట్టిపారేశారు. గత నోటిఫికేషన్‌లో 'గ్రూపు-1' ఉద్యోగాల్లో తెలంగాణ యువతకు అన్యాయం జరిగిందని, ఎనిమిది మంది నాన్‌లోకల్ అభ్యర్థులకు కొలువులు దక్కాయని ఆరోపించారు. ఉద్యోగాల భర్తీపై సుమోటో కేసు కింద విచారణ చేపట్టాలని ఇప్పటికే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ రాశానని గుర్తుచేశారు. సొంత పార్టీ పెట్టే ఉద్దేశం ఉందా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. సొంతంగా పార్టీ పెట్టడం కంటే ప్రజల సమస్యలను పరిష్కరించడమే 'జనంబాట' ముఖ్య ఉద్దేశమని కవిత తెలిపారు.

## ఇంట్లో ఈగల మోత.. బయట పల్లకిల మోత.. కాంగ్రెస్‌పై హరీశ్‌రావు సెటైర్లు




హైదరాబాద్: కాంగ్రెస్‌ది ఇంట్లో ఈగల మోతా.. బయట పల్లకిల మోతా అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పంపకాల్లో తేడా వచ్చి మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకుంటున్నారని అన్నారు. మొన్న కొండా సురేఖ బిడ్డ, నిన్న జూపల్లి కృష్ణారావు ఎలా మాట్లాడారో చూశారు కదా అని తెలిపారు. క్యాబినెట్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి, మంత్రులు బట్టలూడదీసుకొని తిట్టుకున్నారట అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజల గురించి చూడటం లేదని.. వాళ్లు తన్నుకోడానికి, వాటాలు పంచుకోవడానికి సరిపోతుందని విమర్శించారు. మళ్లా కేసీఆర్ వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.తెలంగాణ భవన్ లో వడ్డెర సంఘం సమావేశానికి మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరిలాగా పైకి రావాలి.. మేలు జరగాలని మీరు కోరుకుంటున్నారని వడ్డెర కులస్తులను ఉద్దేశించి అన్నారు. నిజానికి కేసీఆర్ ప్రభుత్వం వడ్డెర సమాజానికి సహాయం చేసిందని తెలిపారు. సిద్దిపేటలో ట్రాక్టర్లు అందించామని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మొరం కొట్టుకునే తమపై అక్రమ కేసులు పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని వడ్డెర సోదరుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. కేసీఆర్ ఉన్నప్పుడు హైదరాబాద్‌లో బిల్డింగులు నిర్మించేవాళ్లకు, మీకు చేతినిండా కూడా పని దొరికేదని అన్నారు.కేసీఆర్ హైదరాబాద్‌లో లక్ష డబల్ బెడ్ రూమ్ ఇల్లులు కట్టిందని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డి లక్ష ఇండ్లను కూలగొట్టిందని పేర్కొన్నారు.



# వడి వడిగా నక్సలిజం నిర్మూలన

దిల్లీ: వచ్చే ఏడాది మార్చి కల్లా దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా రూపుమాపాలని లక్ష్యంగా పెట్టుకున్న భద్రతా దళాలు ఈ సంవత్సరం ఇప్పటివరకూ 270 మంది మావోయిస్టులను మట్టుబెట్టినట్లు కేంద్ర హోంశాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకూ 680 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా.. మరో 1,225 మంది లొంగిపోయినట్లు హోంశాఖ తెలిపింది. భద్రతాదళాలు పూర్తి సమన్వయంతో చేపడుతున్న నక్సలిజం వ్యతిరేక కార్యకలాపాల కారణంగా 2004-14 మధ్యకాలంతో పోలిస్తే 2014-24 మధ్యకాలంలో దేశంలో మావోయిస్టుల కారణంగా జరిగిన హింసాత్మక ఘటనలు 53%, నక్సల్ హింసలో భద్రతా సిబ్బంది మరణాలు 73%, పౌర మరణాలు 70% తగ్గినట్లు వెల్లడించింది. గత దశాబ్దకాలంలో నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో 576 పోలీస్‌స్టేషన్లు నిర్మించినట్లు పేర్కొంది. 336 కొత్త సెక్యూరిటీ క్యాంపులు ఏర్పాటుచేసినట్లు వెల్లడించింది. రాత్రిపూట హెలికాప్టర్‌లు దిగేందుకు వీలుగా 68 హెలిప్యాడ్‌లు నిర్మించడం వల్ల భద్రతా దళాల తరలింపు వేగవంతం కావడంతోపాటు, మరింత ప్రభావవంతంగా మావోయిస్టు వ్యతిరేక చర్యలు చేపట్ట గలిగామని వివరించింది. దీని కారణంగా నక్సల్ ప్రభావిత జిల్లాల సంఖ్య 2014-24 మధ్యకాలంలో 126 నుంచి 18కి తగ్గిందని తెలిపింది. అందులోనూ కేవలం ఆరు జిల్లాలను మాత్రమే తీవ్ర మావోయిస్టు ప్రభావిత జిల్లాలుగా ప్రకటించినట్లు వెల్లడించింది.

## కరూర్ తొక్కిసలాట కేసు.. అధికారికంగా సీబీఐ చేతికి



ఇంటర్నెట్ డెస్క్: తమిళనాడులోని కరూర్‌లో టీవీకే ప్రచార సభలో చోటుచేసుకున్న తొక్కిసలాట కేసు దర్యాప్తును సీబీఐ అధికారికంగా తన చేతుల్లోకి తీసుకుంది. నిబంధనల ప్రకారం.. రాష్ట్ర పోలీసుల 'ఎఫ్ఐఆర్'ను తిరిగి నమోదు (రీ-రిజిస్టర్) చేసింది. స్థానిక కోర్టుకు ఈమేరకు సమాచారం అందజేసింది. టీవీకే జనరల్ సెక్రటరీ బస్సీ ఆనంద్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నిర్మల్ కుమార్ తదితరుల పేర్లను అందులో చేర్చింది. త్వరలో అరెస్టులు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.కరూర్ తొక్కిసలాట ఘటనపై మద్రాసు హైకోర్టు ఆదేశాల మేరకు ఐజీ ఆశా గార్గ్ నేతృత్వంలోని సిట్ తొలుత దర్యాప్తు చేపట్టింది. దీనిని సవాల్ చేస్తూ.. టీవీకే సుప్రీం కోర్టు ను ఆశ్రయించింది.

## హైదరాబాద్ జేఎన్టీయూ వంతెనపై

# కారు బీభత్సం



హైదరాబాద్‌లోని జేఎన్టీయూ వంతెనపై కారు బీభత్సం సృష్టించింది. ఆదివారం ఉదయం 7.50 గంటల సమయంలో రైతుబజార్ దాటి వంతెన ఎక్కిన కారు.. అతి వేగంతో తొలుత డివైడర్‌ను, ఆ తర్వాత ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి బోల్తా పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారులో ఇద్దరు యువకులు, ముగ్గురు యువతులు ఉన్నారు. యువకులను సూడాన్ దేశస్థులుగా గుర్తించారు. ప్రమాదం జరిగిన తర్వాత యువతులు కారు దిగి మరో క్యాబ్ బుక్ చేసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. బీభత్సం సృష్టించిన కారును అద్దెకు తీసుకున్నారా? ఎవరైనా ఇచ్చారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సూడాన్‌కు చెందిన యువకులు నగరంలో చదువుకుంటూ శంషాబాద్‌లో నివాసముంటున్నారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



# బంగారం ధరలను నిర్ణయించేదెవరు ?

బంగారం ధరలను ఎవరు నిర్ణయిస్తారు..ఇది అతి పెద్ద ప్రశ్న. సామాన్యుల నుంచి అసామాన్యుల వరకు ఉన్న భేతాళ ప్రశ్న. పెట్టుబడులు పెడుతూ పోతుంటే..అమ్మకాలు పెరిగితే ధరలు తగ్గాలి. కానీ తగ్గడం లేదు. ఇటీవల ఒక్కరోజులో 9వేలు తగ్గిందని తెగ ప్రచారం చేశారు. కానీ ఎంత పెరిగితే 9 వేలు తగ్గిందో చెబితే బాగుండేది. నిజానికి ఇప్పటికే సామాన్యులు వన్ గ్రామ్ గోల్డ్‌పై మోజు పెంచుకున్నారు. గిల్టు నగలకు ప్రాధన్యం పెరిగింది. బంగారంతో పోలిస్తే దీనిని అట్టే గుర్తించలేం. ప్రపంచ వ్యాప్తంగా బంగారం నిల్వలు, పెరుగుదలపై అన్నీ భేతాళ కథలే వినిపిస్తున్నాయి. నిజానికి బంగారం మీద మోజు తగ్గించుకుంటే జీవితాలు బగుపడతాయి. బంగారంపై పెట్టే పెట్టుబడులు ఇతరత్రా రంగాలపై పెడితే మంచిది. బంగారం ధరలు పెరగడం వల్ల మనిషి ప్రాణ్యాలకు విలువ లేకుండా పోతోంది. తులం బంగారం మెడలో వేసుకుని వెళ్లినా పుటుక్కున చంపేసి లాక్కెళ్లుతున్నారు. ఇటీవల వరుసగా జరిగిన ఘటనలు చూస్తుంటే బంగారం ధరలు పెరగడంతో దొంగలు ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడడం లేదు. బంగారం, వెండి ఏది ఉన్నా ప్రాణాలమీదకు రావడం ఖాయం. బంగారం, వెండి ధరలు ఇలా అనూహ్యంగా పెరుగుతూ పోతుంటే సామాన్యులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టక తప్పదం లేదు. బంగారానికి వన్ గ్రామ్ గోల్డ్ ఆర్నమెంట్లు వచ్చినట్లే ..వెండిలో జర్మన్ సిల్వర్ అందుబాటులోకి వచ్చింది. ఇది కూడా ఎవరు గుర్తించలేరు. అచ్చు వెండిలాగే ఉంటుంది. ఇప్పుడు పెళ్లిళ్లు పేరంటాల్లో జర్మన్ సిల్వర్ తళుక్కుమంటోంది. ఫోటో గ్రఫీ కోసం వన్ గ్రామ్ గోల్డ్ నగలు మెరిసి పోతున్నాయి. ప్రజలు తమవల్ల కానప్పుడు వ్యామోహం తగ్గించుకుంటా రనడానికి ఈ రెండు లోహాల వాడకాన్ని గుర్తించవచ్చు. అయితే భారతదేశంలో బంగారం ధరలు గతంలో ఎప్పుడూ లేనంతగా మరొకసారి చరిత్ర సృష్టిస్తున్నాయి. ఆగస్టు నుండి బంగారం ధరలు ప్రతివారం మూడు నుండి నాలుగుసార్లు కొత్త రికార్డులు సృష్టిస్తూ, ఆకాశాన్నంటుతున్నాయి. వరుసగా ధరల పెరుగు దలతో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైని తాకాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న జియోపాలిటికల్ ఉద్రిక్తతలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం ప్రభావం, అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పెట్టుబడి దారుల నమ్మకంపై దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరల కదలికలపై అందరి చూపు పడింది. భారతదేశంలో బంగారం ధరల నిరంతర పెరుగుదల అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్ రేట్ల పెరుగుదలతో సమాంతరంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారులు భద్రతా ద్రవ్యంగా బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీపావళి వారంలో రికార్డు స్థాయిలను తాకిన తర్వాత, అక్టోబర్ 24న భారతదేశంలో బంగారం మరియు వెండి ధరలు కొంత తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో లాభాల బుకింగ్,డాలర్ బలపడటం వల్ల ధరల్లో స్వల్ప సవరణ కనిపించింది. బంగారం మరియు వెండి ధరలు పరిశీలిస్తే తాజాగా 24 క్యారెట్ బంగారం గ్రాముకు 12,507, 22 క్యారెట్ బంగారం గ్రాముకు 11,464, 18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,380 గా ఉంది. వెండి కిలో ధర 1.59 లక్షలుగా నమోదైంది. దీపావళి ర్యాలీ తర్వాత



ఇ ది వ రా ంె క ట్ సాధారణ సవరణగా పరిగణించబడుతోంది. మొత్తంగా బంగారం ధరల పెరుగుదల ఇప్పుడు కొందరికి ఆనందంగానూ ఉంది. తరతరాలుగా ఇంట్లో మూలుగుతున్న బంగారం ఉన్న వాళ్లకు ఇదో ఆస్తిగా నిలుస్తోంది. తులం బంగారంపై బ్యాంకులు కూడా 70 నుంచి 80 వేల వరకు రుణాలను ఇస్తున్నాయి. సామాన్యులకు దూరమవుతున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు,పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన్న మాట ఎవరూ కాదనలేరు. అలాగని బంగారం పెరుగుతుందో పెరగదో, ఒక వేళ తగ్గుతుందా, ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంది, ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలన్న అంశాలపై పూర్తి అంచనా, విశ్లేషణలు అవసరం. ఎందుకంటే ఒక్కోసారి మనం కొన్న ధరలు అలాగే ఉంటాయని అనుకోవడానికి లేదు. ఏ క్షణమైనా ఢమాల్ మని అనవచ్చు.
అప్పుడే బంగారం లాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు. వీటిపై ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారు. బంగారం ధర పెరుగుతుందనో, తగ్గుతుందనో ఊహించడమంటే అదొక లాటరీగానే భావించాలి. మార్కెట్ విశ్లేషకుల అంచనా కూడా ఇదే. కొందరైతే సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగారం ఖరీదు బాగా తగ్గుతుందంటున్నారు. కనుక అంతవరకు ఆగితేమంచిదని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆడవారికి ఊరటే. మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూసే అవకాశమే ఉందని, అంతర్జాతీయ స్థాయిలో మార్పులు వస్తే తగ్గడం ఖాయమంటున్నారు. ప్రధానంగా దుబాయ్ వంటి అరబ్ దేశాలలో, భారతదేశంలో
మహిళలు బంగారాన్ని ఆభరణాలుగా చేయించుకుని ధరించేందుకు మోజు పడ తారు. అలా బంగారాన్ని దాచుకున్న వాళ్ళకి ఇప్పుడు అనూహ్యంగా ధనం వచ్చి చేరినట్లే. ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నాయ పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయి. వాటిపై బ్యాంకు రుణాలి స్తున్నాయి. మానవారి అవసరాలు తీరుతున్నాయి. ఏదైనా వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టాలన్నా వారిని బంగారమే నిలబడుతోంది.

అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబ డులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమం లోనే గోల్డ్ వెండికి గిరాకీ విపరీతంగా ఉంటోందని విశ్లేషణలు వస్తున్నాయి. భౌతిక రాజకీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల కారణంతో ఈ ఏడాది ఇంతవరకు బంగారం ధర 67 శాతం పెరిగింది. మార్కెట్ అనిశ్చితులు ఇలాగే ఉంటే బంగారం మోజు తగ్గించుకోవడమే శ్రేయస్కరం. ఒకప్పుడు షేర్ మార్కెట్ మీద ఇలాంటి అంచనాలతో జనం పెట్టుబడిపెట్టేవారు. అలా పెట్టుబడి పెట్టి మోసపోయిన వారూ ఉన్నారు. కాబట్టి ఈ పెరుగుదలతో ఆనందపడరాదు. మోసపోరాదు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపే ప్రధాన ధ్యేయం

హైదరాబాద్: వచ్చే నెల 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మూడు ప్రధాన పార్టీల్లోని ముగ్గురు ముఖ్య నేతలకు ప్రతిష్టాత్మకంగా మారింది. తమ పార్టీని గెలిపించే బాధ్యత వీరి భుజస్కంధాలపై ఉంది. దీంతో ముగ్గురూ ఈ ఎన్నికను ఆషామాషీగా తీసుకోవడం లేదు. తమకిది ఓ సవాల్‌గా భావించి సత్తా చాటుకోవాలనుకుంటున్నారు. అంతేకాదు, వారికీ ఎన్నిక చాలా అవసరమని.. వారి నాయకత్వానికి లిట్మస్‌టెస్ట్‌గా మారనుందని రాజకీయ పరిశీలకులు సైతం భావిస్తున్నారు.

**సీఎం రేవంత్‌రెడ్డికి ఎంతో కీలకం**

కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ పార్టీ గెలుపు ఎంతో అవసరం. ఎందుకంటే ఆయన అధికారంలోకి వచ్చాక దాదాపు రెండేళ్లకు జరుగుతున్న ఎన్నిక కావడంతో ఆయన పని తీరుకు గీటురాయి కానుంది. ఆయన పాలన తీరుకు ప్రజలిచ్చే తీర్పుగానే చాలామంది భావిస్తున్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక కంటోన్మెంట్‌కు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిచినప్పటికీ, రేవంత్ సీఎం అయ్యాక స్వల్ప సమయంలోనే ఆ ఎన్నిక జరిగినందున దానిని ఆయన పనితీరుకు నిదర్శనమనలేదు. ఇప్పుడు మాత్రం ఆయన పాలనకు ప్రజలిచ్చే మార్కులుగా పరిగణిస్తున్నారు. 2023లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ ఉప ఎన్నిక జరుగుతుండటం తెలిసిందే. ఈ సీటును గెలుచుకుంటే నగరంలోనే సీఎంతో పాటు పార్టీ పట్టు బలపడుతుంది. అంతే కాదు.. రేవంత్‌రెడ్డి మోడల్(వెల్ఫేర్‌ండెవలప్‌మెంట్)కు విలువ పెరుగుతుంది. ఓటమి ఎదురైతే, అమలు కాని హామీలు (మహిళలకు నెలకు రూ.2500, తులం బంగారం తదితర స్కీమ్స్) ఇచ్చారనే పేరు మూటగట్టుకోవాల్సి వస్తుంది. ప్రజల నుంచి విమర్శల దాడి మరింత తీవ్రమవుతుంది. గెలిస్తే రాష్ట్రవ్యాప్తంగానూ ఉత్సాహంతో లోకల్‌బాడీ ఎన్నికలకు పార్టీకి మంచి బూస్ట్‌గా మారనుంది.

**కేటీఆర్‌కు సర్వైవల్ టెస్ట్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జూబ్లీహిల్స్‌లో




గెలుపు ఎంతో అవసరం. తమ పార్టీ సిట్టింగ్ సీటు కావడంతో ఒక రకంగా చెప్పాలంటే 'సర్వైవల్ టెస్ట్'. గెలిస్తే, కేటీఆర్ ప్రోఅర్బన్ ఇమేజ్ (యువత, ఐటీ సెక్టార్) బలపడుతుంది. కేటీఆర్ ప్రచారం చేస్తున్న బుల్డోజర్ రాజ్, హైడ్రా డెమాలిషన్స్, పవర్ కట్స్ వంటి వాటికి ప్రజలు మద్దతిచ్చారని భావించాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ఫెయిలయిందని చెప్పేందుకూ ఇంతకు మించిన అవకాశం లేదు. కేటీఆర్ రాజకీయ సామర్థ్యానికీ నిదర్శనంగా మారనుంది. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు పరిమితమైనప్పటి నుంచీ పార్టీ వ్యవహారాలన్నీ కేటీఆరే చూస్తున్నారు. పార్టీ ఫ్యూచర్‌కు కూడా కీలకం. ఇప్పటికే గ్రేటర్ పరిధిలోని పలువురు నేతలు పార్టీని వీడారు. ఓటమిపాలైతే పార్టీలో మిగిలే వారు బహుశా ఉండకపోవచ్చు. కేటీఆర్ లీడర్ ష్‌పైనా ప్రశ్నలు వెల్లువెత్తే అవకాశముంది. అందుకే కేటీఆర్ సైతం వీటిని తేలిగ్గా తీసుకోలేదు. బూత్‌స్థాయి నేతలతో సమావేశమవుతున్నారు. డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ విజయయాత్ర తిరిగి ఇక్కడి నుంచే అని చెబుతున్నారు. గెలిస్తే సక్సెస్ స్టార్‌గా కేటీఆర్ నిలుస్తారు.

**కిషన్‌రెడ్డికి అవశ్యం..**

బీజేపీ అభ్యర్థి గెలవడం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి అవసరం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ కిషన్‌రెడ్డి గెలిచిన సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలోనే ఉంది. ఓడితే పార్టీ దిగజారుతుంది. ఇప్పటికే పార్టీ బహిష్కృత నేత రాజాసింగ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను గెలిపిస్తారా? బీఆర్ఎస్‌ను గెలిపిస్తారా? అంటూ ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి ఎన్నిసార్లు కేంద్రమంత్రి అయినప్పటికీ హైదరాబాద్‌కు చేసిందేమీలేదని ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే విమర్శిస్తున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఈ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి బీజేపీకి వచ్చినన్ని ఓట్లకన్నా ఓట్లు పెరిగితే గుడ్డిలో మెల్ల. ఇంకా తగ్గితే కిషన్‌రెడ్డి ఇమేజ్ దిగజారుతుంది.

# దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'పై కీలక ప్రకటన!

ఇంటర్నెట్ డెస్క్: బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఈ నెల 27న సాయంత్రం 4.45 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించింది. తొలిదశలో భాగంగా 10-15 రాష్ట్రాల్లో 'ఎస్ఐఆర్' నిర్వహణపై సోమవారం ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలు ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది.'ఎస్ఐఆర్' కార్యక్రమానికి రాష్ట్రాల సీఈవోలు సన్నద్ధం కావాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. దిల్లీలో నిర్వహించిన సీఈవోల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఈ మేరకు సూచనలు జారీ చేశారు. 'ఎస్ఐఆర్'పై అనుమానాలను నివృత్తి చేశారు. అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో పరిస్థితులను తెలుసుకున్నారు. దేశంలోని చాలావరకు రాష్ట్రాలు 2002-04 మధ్యకాలంలో ఓటరు జాబితాల సమగ్ర సవరణచేపట్టాయి.తమిళనాడులో 'ఎస్ఐఆర్'.. భాజపా-అన్నాడీఎంకేపై సీఎం ఫైర్!నకిలీ ఓటర్లను తొలగించడంతోపాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. బిహార్‌లో ఎన్నికలకు ముందు ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. అయితే.. బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఎన్నికల సంఘానికి ఉందని సుప్రీం కోర్టు

స్పష్టం చేసింది. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలని సూచించింది.

# మతిస్థిమితం లేని మహిళను తన భర్తకు అప్పగింత

**ఆమెకు రక్షణగా కానిస్టేబుల్స్**

**మాడుగులపల్లిబీ అక్టోబర్ 26, మన సాక్షి:**





మానసిక స్థితి సరిగా లేని ఒక మహిళ గుంటూరు నుంచి హైదరాబాద్ కు ఆర్టీసీ బస్సులో వెళ్తుండగా మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య వారి టీం ఆ మహిళను గుర్తించి ఆమె భర్తకు సమాచారం అందించారు. ఆ మహిళ గురించి ఆమె ప్రవర్తన గురించి ఆమె భర్త హైదరాబాదులోని డిజిపి కార్యాలయానికి చెప్పి తనను అప్పగించాలనీ వేడుకోవడంతో వెంటనే స్పందించిన పోలీస్ శాఖ అధికారులు బస్సు ఎక్కడ వరకు చేరుకుందో తెలుసుకున్నారు. ఆ బస్సు మిర్యాలగూడ నుండి నల్గొండకు వెళుతుండగా మాడుగులపల్లి పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య పై అధికారుల ఆదేశాల మేరకు తన టీం తో కలిసి బస్సును టోల్ ప్లాజా దగ్గర గుర్తించి అందులో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వారికి అసలు విషయం చెప్పి ఆ మహిళకు విషయం తెలియకుండా రక్షణగా కానిస్టేబుల్స్ ని, మహిళా కానిస్టేబుల్ ని బస్సులో పంపి ఆమె భర్తకు సమాచారాన్ని అందించడంతో బెంగళూరు నుండి హైదరాబాద్ కు బయలుదేరాడు అని ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

# రక్తదానం చేసి..ప్రాణదాతలు కావాలి: డిఎస్పి శివరాం రెడ్డి

చిట్యాల,అక్టోబర్ 26,మన సాక్షి:



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులు సిలివేరు చంద్రశేఖర్, కంబాలపల్లి నరేష్ జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు. ప్రమాద సమయాల్లో ఎంతో మందికి రక్తం అవసరం ఉంటుందని, ఇలాంటి కార్యక్రమాలు ద్వారా అలాంటి వారికి సహాయపడుతుందని అన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువశక్తి యువజన సంఘం కి అభినందనలు తెలిపారు. సంఘం అధ్యక్షులు ఐలపురం నరేష్ మాట్లాడుతూ మా సంఘం జ్ఞాపకార్థంగా సభ్యుల జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనీ, ముున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కాగా నల్లగొండ అపర్ణ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాదాపు 40 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం, మద్దిమధు, గుండ్లపల్లి వెంకన్న, చింతపల్లి ప్రవీణ్, సిలివేరు పరమేష్,బొడ్డుపల్లి శ్రీను,బొడ్డుపల్లి ఉపేందర్, ఆవుల మహేష్, నిమ్మనగోటి శ్రీనివాసు,ఎరుకొండ వెంకటేష్,సిలివేరు రిశ్వంత్, యాదాసు రామ్,బోడిగే శ్రవణ్, కంబాలపల్లి ప్రవీణ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షునిగా దామర రామకృష్ణ

చింతపల్లి,అక్టోబర్ 26,మన సాక్షి:



చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో శనివారం ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం శ్రీశైలం మాదిగ నల్గొండ జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ హాజరై సమావేశంలో మాట్లాడారు. అనంతరం చింతపల్లి మండల నూతన కమిటీ అధ్యక్షులుగా దామర రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులుగా పూరే భాస్కర్, కార్యదర్శిగా పూరి ఆంజనేయులు, కోశాధికారిగా ఎర్ర రాకేష్, మీతో పాటు మరి కొందరిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ నూతన అధ్యక్షుని గా ఎన్నిక కాబడిన దామర రామకృష్ణ కు అధికారిక నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు తీసుకున్న రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు అందరి సహాయ సహకారంతో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ నియమనిబంధనలు కనుగొనగా మాదిగ జాతి అభివృద్ధి కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని దామర రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులకు రాష్ట్ర అధ్యక్షులకు మరియు చింతపల్లి మండల ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సభ్యుల అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటరమణ, డావాలయ్య, మైసయ్య కంబాలపల్లి శేఖర్ తదితరులు మండలం ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములకు పట్టాలు మంజూరు చేయాలి



అడవిదేవులపల్లి,అక్టోబర్ 26, మన సాక్షి:

ఆదివారం అడవిదేవులపల్లి మండల రెవిన్యూ కార్యాలయాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పాటిల్ తనిఖీ చేశారు. జిలకరకుంటతండా,హాముతండకు చెందిన రైతులు తాతల కాలం నాటి నుంచి కబ్జాలో ఉంటూ సాగు చేసుకుంటున్న సర్వే నెంబర్.706, 685గల భూములకు పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి త్వరలో మండలంలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాగ్య నాయక్,కొర్ర అశోక్,హుస్సేన్, దమ్ము, లచ్చు,బిక్కు, నాగ,రంగా, రమేష్,మధు,వేణు, మంగ్య, బిక్కు,పాండు,శివుడు, గూగులోతు స్వామి,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# జి.పి వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవ ఎన్నిక

పెన్ పహాడ్ అక్టోబర్ 26. మన సాక్షి.



గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా. సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన ధనియాకుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మహబూబాద్ జిల్లా గార్ల పట్టణంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ కమిటీ రాష్ట్ర 5. వ రాష్ట్ర మహాసభలో ఆయన ఎన్నిక. కావడం జరిగింది. దీంతో శ్రీనివాసును ఉమ్మడి నల్లగొండ జిల్లా జిపి వర్కర్ల యూనియన్ సభ్యులు అభినందించారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



సూర్యాపేట, అక్టోబర్ 26,మన సాక్షి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించాలని సమస్యల పరిష్కారం కోసం రిటైర్డ్ ఉద్యోగులంతా ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.సీతా రామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక బ్రాహ్మండ్లపల్లి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఆ సంఘం సూర్యాపేట యూనిట్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం బాకీ ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులందరికి హెల్త్ కార్డులు అందజేయడంతో పాటు పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం సూర్యాపేట యూనిట్ అధ్యక్షులుగా దండ శ్యాంసుందర్రెడ్డి, కార్యదర్శిగా ఎస్.నాగేశ్వర్రావు, ఫైనాన్స్ సెక్రటరీగా కె. కృష్ణ, అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్.యాదగిరి, ఉపాధ్యక్షులుగా జి.సోమయ్య, బి.హైమావతి, జాయింట్ సెక్రటరీగా పోతుగంటి రామారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.సురేందర్రెడ్డి, పబ్లిసిటి సెక్రటరీగా బి.వీరయ్య, జిల్లా కౌన్సిలర్లుగా ఎం.మేరినిర్మల, ఎం.డి.అబ్దుల్లా, పాదూరి రజితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్.సుదర్శన్ రెడ్డి, హమీద్ ఖాన్, బొల్లు రాంబాబు, శ్రీనివాసరావు, విద్యాసాగర్రావు, లక్ష్మీనర్సింహ్మారెడ్డి, పులుసు పుల్లయ్య, సుదగాని నాగేశ్వర్రావు, ఖలీల్అహ్మద్లతో పాటు 13 మండలాల రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ తరువాతే స్థానిక ఎన్నికలు జరపాలి

చింతపల్లి, అక్టోబర్ 26,మన సాక్షి:



42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థ ఎన్నిక జరపాలని జాతీయ బీసీ సంఘం సామాజిక వేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా.చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం చింతపల్లి మండల పరిధిలోని (మాల్ ) గౌడకొండ్ల వెంకటేశ్వర నగర్ లో ఏర్పాటుచేసిన బీసీ సంఘం కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలు జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో 9 , ఆర్డినెన్స్ , చట్ట సభల్లో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో చట్టం చేసినటువంటి బిల్లులలో రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న బిల్లు పై ఆమోద ముద్ర వేసి బీసీలకు రిజర్వేషన్లు విషయంలో న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా 9 వ షెడ్యూల్ లో చేర్చి రిజర్వేషన్ విషయంలో బీసీలకి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదగోని కృష్ణ గౌడ్, గనగోని అశోక్ యాదవ్, చిట్టిప్రోలు వెంకటేశ్వర్లు,కుకుడాల వినీత్, రాజీవ్ గాంధీ,ఆర్కపల్లి సాయి ప్రసాద్, బందారు కృష్ణ, నాగిళ్ల విజేందర్,తమ్మడగొని అశోక్త దితరులు ఈ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# రాష్ట్ర సీఐటీయూ సభ్యుడిగా సర్వయ్య

గుర్రంపోడు, అక్టోబర్ 26,మన సాక్షి:



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలం,చామలేడు గ్రామానికి చెందిన పగిడిమర్రి సర్వయ్య ఎన్నికయ్యారు. మహబూబాద్ జిల్లా గార్లలో అక్టోబర్ 24, 25 తేదీలలో జరిగిన మహాసభలో నల్లగొండ జిల్లా నుంచి ఆయన ను ఎన్నుకున్నారు. పలువురు హర్ష వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్ల పై చెత్త కుప్పలు దర్శనం

## విజృంభిస్తున్న దోమలు

కంగ్టి, అక్టోబర్ 26, మన సాక్షి :



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. రోడ్లపై ఎక్కడపడితే అక్కడే చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. జనావాసాలు పాఠశాలల ముందు మైదానాల్లో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి దోమలు విజృంభిస్తున్నాయి. విషసర్పాలు ఇండ్లలోకి వస్తున్నాయి. తడ్కల్ గ్రామంలో గ్రామ పంచాయతీ అధికారులు పిచ్చి మొక్కలు తొలగించకపోవడం, మురుగుకాల్వలు సరిగా శుభ్రం చేయకపోవడంతో దోమల బెడద ఎక్కువైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎక్కడ చూసినా రోడ్ల పక్కన చెత్త కుప్పలు ఇండ్ల ముందు పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. తడ్కల్ లో వైన్స్ పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలు, పెద్దగైన వద్దా పేరుకుపోయిన చెత్త, రెండు రోజులకు ఒకసారి శుభ్రం చేస్తే ఇలా ఉండేది కాదని గ్రామ ప్రజలు అంటున్నారు. గ్రామాలలో పిచ్చిముక్కల నివారణ కోసం స్ప్రే చేయాల్సిన ఉండగా ఇప్పటివరకు ఎక్కడ చేయలేదని ప్రజలనుకున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామవాసులు కోరుతున్నారు.

# తాహసిల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

అడవిదేవులపల్లి,అక్టోబర్ 26,మన సాక్షి:



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఆకస్మిక తనిఖీ తనిఖీ చేశారు. భూ భారతి దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకోవాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని తాహసిల్దార్ రాగ్య నాయక్ కార్యాలయం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రాగ్య నాయక్,ఆర్ఐ శ్యామ్,సర్వేయర్ లక్ష్మణ్,సీనియర్ అసిస్టెంట్ సాయిరాం,జూనియర్ అసిస్టెంట్ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

రామసముద్రం,అక్టోబర్ 26, మన సాక్షి:



అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు షాజహాన్ భాష ఆదివారం రామసముద్రం మండల వాసికి అభినందనలు తెలిపారు. వివరాల మేరకు రామసముద్రం మండలం, ఊలపాడు గ్రామపంచాయతీ, గంపనపల్లి గ్రామానికి చెందిన పరమప్పగారి లోకేష్ కు ఇటీవల మెగా డీఎస్సీ 2025లో సెకండరీ గ్రేడ్ టీచర్ గా సెలెక్ట్ అయిన సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష అభినందించడం జరిగింది. లోకేష్ బైరెడ్డిపల్లి మండలం, దాసర్లపల్లిలో విధులు నిర్వర్తించనున్నారు. ఈ సందర్భంగా లోకేష్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే షాజహాన్ భాషకు ధన్యవాదములు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

రామసముద్రం,అక్టోబర్ 26,మన సాక్షి:



అన్నమయ్య జిల్లా,తంబాళ్ళపల్లి నియోజకవర్గం, కురబలకోట మండలం, అంగళ్లు జడ్పీ హైస్కూల్ లో రాష్ట్రస్థాయి అండర్ 17 బాలికల వాలీబాల్ పోటీలలో అరికెల జడ్పీ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న పద్మప్రియ పాల్గొని,ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు సెలెక్ట్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అరికెల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటా చలపతి, వ్యాయామ ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# ప్రహరీ గోడ నిర్మాణం కొరకు లక్ష రూపాయలు విరాళం



అనంతగిరి,అక్టోబర్ 26,మన సాక్షి:

అనంతగిరి మండల పరిధిలోని పాలవరం గ్రామ పంచాయతీ పరిధిలోని రంగయ్య గూడెం గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి ప్రహరీ గోడ నిర్మాణం కొరకు గద్దె వెంకటేశ్వరరావు సంధ్య కుమారుడు గద్దె రాకేష్ ప్రహరీ గోడ నిర్మాణం కొరకు లక్ష రూపాయలు విరాళం ప్రకటించడం అయినది దానిలో భాగంగా రంగయ్య గూడ%శీ% ఆంజనేయ స్వామి గుడి వద్ద ప్రహరీ గోడ శంకుస్థాపన చేయడం జరిగింది ఇట్టి శంకుస్థాపనలో గద్దె వెంకటేశ్వర రావు మెట్ల పాపారావు గుడిపూడి బాబు గద్దె ప్రవీణ్ బెల్లంకొండ ఏడుకొండలు అల్లు వెంకటేశ్వర్లు భద్రయ్య సతీష్ వెంకట నరసయ్య ప్రభాకర్ తదితరులు ప్రహరీ గోడ శంకుస్థాపనలో పాల్గొనడం జరిగింది.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 26,మన సాక్షి:



స్నేహితులు సుఖాల్లోనే కాదు, కష్టాల్లోనూ తోడుంటాము అని నిరూపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర%శీ% మండల కేంద్రానికి చెందిన రాపోలు రాజేష్ అనారోగ్యంతో మృతి చెందారు. చిన్న నాటి నుండి కలిసి చదువుకున్న వారి మిత్రులు 1994-95 పదవ తరగతి స్నేహబంధం టీం మిత్రులు అందరు కలిసి ఆదివారం రోజున లక్ష నాలుగు వేల ఐదు వందల రూపాయలు(104500/-) వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయం రాజేష్ కూతురు మౌన్యశ్రీ పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేయడం జరిగింది. డిపాజిట్ పాస్ బుక్ ని రాజేష్ కుటుంబానికి వారి నివాసంలో అందజేసి పరామర్శించారు. అనంతరం టీం మిత్రులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మిత్రులకి ప్రతి ఒక్కరూ ఆదుకోవాలనీ స్నేహితులను కోరారు. భవిష్యత్తులో రాజేష్ కుటుంబానికి వారి పిల్లలకు అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పున్న%శీ% యాదగిరి,పొట్ట సత్తయ్య గౌడ్,సురుకంటి రాజిరెడ్డి, మధు సూదన్ రెడ్డి,వందనపు నాగేష్, బద్దుల మల్లేష్ యాదవ్, వీరమల్ల అంజయ్య గౌడ్,పిన్నింటి రామిరెడ్డి, పోలోజు వెంకటాచారి, ఈదులకంటి కైలాసం గౌడ్,కొండ్రు మహేష్, సురపల్లి శ్రీనివాస్,శానాజ్ బేగం తదితరులు చిన్న నాటి మిత్రులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతం

### 176 మందికి వైద్య పరీక్షలు





**నేలకొండపల్లి, అక్టోబర్ 26,మన సాక్షి :**

నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీసు సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సియాన్ క్యాన్సర్ క్లినిక్ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన 176 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పాప్ స్మియర్, మామోగ్రఫి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. వైద్య సేవలు పొందిన వారిలో 68 మంది పురుషులు, 108 మంది మహిళలు ఉన్నారు. ఈ సందర్భంగా వైద్య సేవలు అందించిన డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ శ్యామ్ మాట్లాడుతూ నేటి ఆధునిక జీవన విధానంలో భాగంగా ప్రజలు పలు రకాల ఆహారపు అలవాట్ల వల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులకు గురవుతున్నారన్నారు. గుట్కాలు, పాన్ పరాగులు, గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు యువత అలవాటు పడి క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మంచి ఆహారపు అలవాట్లకు ప్రాధాన్యత ఇవ్వాలని, వేపుడు కూరలు, పదార్థాలకు దూరంగా ఉండాలని, సొంత ఇంటి ఆహార పదార్థాలు మాత్రమే తినాలని సూచించారు. క్రమశిక్షణాయుతమైన జీవితం గడపాలని, నిత్యం శారీరిక శ్రమ చేయాలని, వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో టెక్నీషియన్ గడ్డం దయాకర్, కిరణ్ సింగ్ సాయి కిరణ్ కే సుజాత ఈగ అనిల్ కుమార్, వసుంధర ఒకేషనల్ కాలేజీ విద్యార్థులు వైద్య సేవలకు సహకారం అందించారు. బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, ఎస్.కె తానిషా, బీపీ చెక్అప్ చేసి వైద్య సేవలకు సహకరించారు. ఈ వైద్య శిబిరంలో నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు,హజాయింట్ సెక్రటరీ చెరువు నరసింహారావు, మందడపు నారాయణరావు, కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, ఎస్ కే జమాల్ పాషా, భూక్య కృష్ణహా మంకెనపల్లి నరసింహారావు, కోదండ రామారావు, ఎస్.కె అబ్దుల్, ఎస్ మల్లికార్జునరావు, కొత్త సోమశేఖర్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీందర్, పచ్చ తిరుపతయ్య, వి నారాయణరావు, ఆర్ రమేష్, వై సైదయ్య, వై లెనిన్, ఎస్.కె కాశీం, లింగస్వామిహా లక్ష్మయ్య, చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**నల్లగొండ,అక్టోబర్ 26,మన సాక్షి.**



ఎస్సీ ఎస్టీ బీసీలలో చైతన్యం లేకపోవడం వలన అగ్రవర్ణాల ఆధిపత్యం నడుస్తుందని మాజీ ఎమ్మెల్సీ ఆర్ఎల్డి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆర్ఎల్డిచేపట్టిన రథయాత్ర ఆదివారం నల్లగొండ చేరుకుంది ఈ సందర్భంగా గడియారం సెంటర్లో దిలీప్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 98 శాతం బడుగు వర్గాలే ప్రాణాలు వదిలారని అయినా బహుజన తెలంగాణ రాలేదని బడుగు బలహీన వర్గాలకు తెలంగాణలో ఒరిగింది ఏమీ లేదు అన్నారు. హరీష్ రావు సంతోష్ రావులు, అవినీతికి పాల్పడి కోట్ల రూపాయలు సంపాదించార ని కల్వకుంట్ల కవిత ఆరోపించిందని గుర్తు చేశారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చి ఆయనకు వెన్నుపోటు పొడిచారన్నారు. ఎన్నికలలో పోటీచేయాలని బడుగు బలహీన వర్గాల చెందిన అభ్యర్థులు ఇతర పార్టీల నుండి బి ఫారం లభించని వారు తనను సంప్రదిస్తే ఆర్ యల్ డి పార్టీ నుండి బీఫారములు ఇస్తామని హామీ ఇచ్చారు. బలహీనవర్గాలు ఏకమైతేనే రాజ్యాధికారం దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ప్రత్యేక సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, ప్రైవేట్ పరిశ్రమలలో 95 శాతం ఉద్యోగాలు స్థానికులకు కేటాయించాలని, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని, రాజీవ్ యువ వికాసం పేరిట ఐదు లక్షల రూపాయలు యువకులకు ఇవ్వాలని, నిరుద్యోగులకు వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని, నిరుద్యోగ భృతి తక్షణమే ఇవ్వాలని,పంటల బీమా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, మహిళలకు నెలకు 2500 ఇవ్వాలని,కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా తులం బంగారం ఇవ్వాలని తదితర డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ పాల్గొన్నారు సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీ నారాయణ, ఆర్ ఎల్ డి పార్టీ నాయకులు ముద్దము మల్లేష్, బండిపాడు జానయ్య, నర్సింగ్ రావు, సుధాకర్, బీరప్ప, కోరే సాయిరాం, తదితరులు పాల్గొన్నారు

## మొంథా తుఫాను..ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**రామసముద్రం,అక్టోబర్ 26,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని ప్రజలు మొంథా తుఫాను కారణంగా27,28,29 తేదీలలో అతి భారీ వర్షాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై రమేష్ బాబు ఆదివారం ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు.విద్యుత్ స్తంభాలు వైర్లు, చెట్ల దగ్గర నిలబడకుండా ఉండుట బలహీనంగా ఉన్న షెడ్లను తొలగించుట లేదా మరమ్మత్తులు చేపట్టటం, పాత ఫ్లెక్సీలను తొలగించడం ఇళ్ల పరిసరాలలో ప్రమాదంగా వంగి ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం గాలి వర్షం ఎక్కువగా ఉన్న సమయంలో ఇంటి బయటకు వెళ్లకుండా ఉండటం ఇంట్లో అవసరమైన ఆహార వస్తువులను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు వెంటనే మాకు తెలియజేయాలని లేదా విపత్తు నిర్వహణ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## వారాహి శక్తిపీఠం ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**నల్లగొండ,అక్టోబర్ 26,మన సాక్షి**



జిల్లా కేంద్రం సమీపంలోని చర్లపల్లి శివారులో నూతనంగా నిర్మించే శ్రీశ్రీశ్రీ వారాహి శ్రీ శక్తి పీఠం ఆలయ నిర్మాణానికి ఆదివారం వేదమూర్తుల వేద పండితుల మంత్రోచ్ఛరణాల నడుమ భక్తిశ్రద్ధలతో భూమి పూజ నిర్వహించారు. ఆలయంలో వారాహి అమ్మవారు, లలితాంబికా దేవి, రాజ్యశ్యామల, కాలభైరవుడు, విగ్నేశ్వర విగ్రహాల ప్రతిష్టాపనకు ఐదు రకాల హోమాలను నిర్వహించారు. పీఠాధిపతి స్వామి ఈశ్వర నందగిరి, ఉత్తరాధికారి మహర్షి తొర్ల రమేష్ బాబు సమక్షంలో హోమాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షురాలు గంట్ల లక్ష్మి, అధ్యక్షురాలు కేతిరెడ్డి కవిత, కార్యదర్శి అక్కెనపల్లి కిరణ్, కోశాధికారి మందడి సురేందర్ రెడ్డి, సభ్యులు ఆలంపల్లి గోవర్ధనగిరి, రావుల శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి శ్రీనివాసరావు, అరుణ,లతా, విజయ్, పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ఈ ఆలయము రాబోయే రోజుల్లో భక్తుల విశ్వాసం పొందుతూ దేదీప్యమానంగా వెలుగొందుతూ ప్రసిద్ధి పొందుతుందన్నారు.అమ్మవారి వలన ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి అవుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి



**నేలకొండపల్లి, అక్టోబర్ 26 మన సాక్షి:**

పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఈ నెల 31న నిర్వహించనున్న రక్తదాన శిబిరం ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ యండీ. ఖాసిం కోరారు. మండలం లోని కోరట్లగూడెం లో ఆదివారం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమరువీరులైన పోలీసులను స్మరించుకుంటూ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. తలసేమియా వ్యాధిగ్రస్తులతో పాటు వివిధ వ్యాధులతో భాదపడే వారికి రక్తం చాలా అవసరం అన్నారు. రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని సూచించారు. యువత చెడు అలవాట్ల కు దూరంగా ఉండాలని సూచించారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలో పాల్గొని ఆదర్శంగా నిలవాలని సూచించారు. రక్తదాన శిభిరం పాల్గొని సామాజిక బాధ్యత ను నెరవేర్చాలని సూచించారు. ప్రతీ గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యక్రమాలో పాల్గొని ఆదర్శంగా నిలవాలని సూచించారు. రక్తదాన శిభిరం పాల్గొని సామాజిక బాధ్యత ను నెరవేర్చాలని సూచించారు. ప్రతీ గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బచ్చలకూరి నాగరాజు, పాషా, సైదా తదితరులు పాల్గొన్నారు.

## గురుద్వారాలో ఘనంగా స్మరణ దినోత్సవం



**చిట్యాల,అక్టోబర్ 26,మన సాక్షి:**

నల్గొండ జిల్లా చిట్యాల స్థానిక గురుద్వారాలో తఖత్ హుజూర్ సాహిబ్ నాందేడ్ శిక్కుమత శక్తిపీఠం ఆదేశానుసారం పదవ మతగురువు గురు గోబింద్ సింగ్ 317వ వర్ధంతి ని అరగంట సామూహిక అఖండ నామ స్మరణ గానం చేసి నివాళులు అర్పించి శిక్కు మతస్థులు ఘనంగా జరుపుకున్నారు.ఈ స్మరణ దినోత్సవంలో బహదూర్ సింగ్.సంత్ సింగ్.దీపక్ సింగ్.కుల్ దీప్ సింగ్ ఖాల్సా దాభా తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటీ ను విజయవంతం చేయాలి

### దెబ్బతిన్న వరి పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

### బీజెపి జిల్లా నాయకులు రేగా సత్యనారాయణ.

**నేలకొండపల్లి, అక్టోబర్ 26,మన సాక్షి:**



ఈ నెల 31 న చేపట్టనున్న రన్ ఫర్ యూనిటీ (ఐక్యతా పరుగు) ను విజయవవంతం చేయాలని బీజెపి జిల్లా నాయకులు రేగా సత్యనారాయణ కోరారు. మండలం లోని వివిధ గ్రామాలలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు... ప్రతీ పండుగ ను దేశ ఐక్యత ను బలపరిచే వేదికగా మార్చుకోవాలని సూచించారు. జీఎస్టీ మార్పులను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ నెల 31 న సర్దార్ వల్లాబాయ్ పటేల్ జయంతి సందర్భంగా జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. వర్షాల వలన దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని –కోరారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, కళ్యాణం నాగేశ్వరరావు, సయ్యద్ మోహినుద్దీన్, పిట్టల సూరిబాబు, గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి, కొండా హర్ష, తేజావత్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మండల యువతకు జిల్లా పదవులు

### జోరుగా అభినందనలు వెల్లువ

### జిల్లా స్టూడెంట్ వింగ్ కమిటీ సెక్రటరీగా దర్శన్ గౌడ్

### జిల్లా బీసీ సెల్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా విజయ్ కుమార్

**రామసముద్రం,అక్టోబర్ 26,మన సాక్షి:**





అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు పనిచేస్తున్న యువతకు వైసిపి కేంద్ర కార్యాలయం నుంచి జిల్లా పదవులు వరించాయి.ఈ మేరకు జిల్లా స్టూడెంట్ వింగ్ కమిటీ సెక్రటరీగా మాజీ మండల కన్వీనర్ భాస్కర్ గౌడ్ తనయుడు దర్శన్ గౌడ్ కి పదవి బాధ్యతలు వరించాయి. అదేవిధంగా ఎలకపల్లి గ్రామానికి చెందిన అమూల్ డైరీ విజయ్ కుమార్ కు జిల్లా బీసీ సెల్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పదవి బాధ్యతలు వరించాయి.ఈ నేపథ్యంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పదవి బాధ్యతలకు సహకరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి, మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిషార్ అహ్మద్ కు, మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డికి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డికి, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపుతూ పార్టీ ఆదేశాల మేరకు విద్యార్థుల సమస్యల పట్ల, బీసీల సమస్యల కొరకు కృషి చేస్తామని తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**భీంగల్, అక్టోబర్ 26,మన సాక్షి:**

భీంగల్ మండలం చెంగల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి 25వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించరు. శనివారం యజ్ఞము కుంకుమార్చన నిర్వహించారు ఇందులో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం ఉ 10 :00 గంటలకు శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణము తరువాత స్వామివారి రథోత్సవము సమయం 7:30 రాత్రి ఆలయం నుండి బయలుదేరి ఉరి చివర ఉన్న బస్టాండ్ వరకు వెళ్లి మళ్ళీ స్వామి వారి ఆలయం వరకు చేరుకుంది. గోవిందా గోవిందా అనే స్మరణాలతో మారుమోగింది ఇందులో యువకులు, మహిళలు, చిన్నలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు నిర్వహించారు అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ ఉత్సవ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయ కమిటి,గ్రామాభివృద్ధి కమిటి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు

**మహబూబాబాద్,అక్టోబర్ 26,మన సాక్షి:**




మహబూబాబాద్ పట్టణ కేంద్రం లోని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా చైర్మన్ పివి ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ డాక్టర్ బానోతు నెహ్రూ నాయక్ రాష్ట్ర కమిటీ మెంబర్ రావుల రవిచంద్ర రెడ్డి రామ సహాయం వెంకట్ రెడ్డి హౌసింగ్ బోర్డ్ కాలనీ అధ్యక్షులు కట్ల వెంకన్న గారు కార్యదర్శి గార్లపాటి జైపాల్ కోశాధికారి బానోతు కాసిం మరియు ఇతర కాలనీ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ రాజ్ కుమార్ మాట్లాడుతూ దంతాల యొక్క ప్రాముఖ్యతను అవి ఎలా బ్రష్ చేసుకోవాలి ఎలా కాపాడుకోవాలి వాటికి ఏదైనా అయితే ఎలా సంరక్షించుకోవాలో కాలనీ వాసులందరికీ డాక్టర్ రాజ్ కుమార్ తెలియజేసినారు కట్ల వెంకన్న మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు కాలనీ వాసులందరికీ ఉపయోగపడేటట్టు మెడికల్ క్యాంపులు పెట్టడం జరుగుతుందని కాలనీవాసులకు తెలియజేసినారు ఈ కార్యక్రమమునకు చుట్టూ ఉన్నటువంటి కాలనీవాసులందరూ పాల్గొన్నారు

## శివంపేట ఆర్ఐగా అనిత నియామకం

**శివంపేట,అక్టోబర్ 26,మన సాక్షి:**



మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివంపేట మండల రెండవ ఆర్ఐగా అనిత నియామకమైనట్లు శివంపేట మండల తాసిల్దార్ రమణాద్రి ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈమె నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసి శివంపేట మండల ఆర్ఐగా నియామకం అయినట్లు ఆయన చెప్పారు. ఉప తాసిల్దార్ షాప్యోద్దీన్. ఆర్ ఐ కిషన్. తదితరులు ఉన్నారు

# ఇది ప్రజల గోస వినిపించని ప్రభుత్వం..!

## - ఇకనైనా కాంగ్రెస్ నాయకులు కళ్ళు తెరవాలి

**ఖమ్మం జిల్లా అక్టోబర్ 26,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న అస్తవ్యస్త పాలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్వస్తి చెప్పాలని బిజెపి జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో హితవు పలికారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇకనైనా కళ్లు తెరిచి, రాష్ట్ర ప్రజల 'గోస'పై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ పాలకుల తీరుపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పరిపాలన మంత్రాలను అదుపులో ఉంచుకోవాలని, ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు కేవలం కాంట్రాక్టు పనుల కోసమే పదవులు అనుభవిస్తున్నారని, ప్రజలను పట్టించుకోవడం లేదని సుధాకర్ రెడ్డి ఆరోపించారు. మంత్రులు అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. కోర్టుల ఆదేశాలను సైతం లెక్కచేయకుండా రేవంత్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందని, ముఖ్యమంత్రికి మంత్రులపై అజమాయిషీ లేకపోవడం వారి పాలన తీరుకు నిదర్శనమని దుయ్యబట్టారు. తెలంగాణలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నాయకులు దాడుల సంస్కృతికి నాంది పలికారని పొంగులేటి సుధాకర్ రెడ్డి విమర్శించారు. సత్తుపల్లి పట్టణంలో బీసీ బంద్ సందర్భంగా బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాలు దాడులకు పాల్పడి ప్రశాంత వాతావరణాన్ని అల్లకల్లోలం సృష్టించారని ఆయన ఆరోపించారు. ఈ దాడిలో గాయపడిన సత్తుపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ ప్రస్తుతం ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. పోలీసులు దోషులపై కేసులు నమోదు చేయకుండా, కక్షపూరితంగా బిజెపి నాయకుల పైనే కేసులు పెట్టడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైరా కు చెందిన టీజేఎస్ వైరా మండల అధ్యక్షులు షేక్ పాషా బిజెపి పార్టీలో చేరగా పొంగులేటి సుధాకర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అంతకుముందు సుధాకర్ రెడ్డి నగరంలోని శ్రీ రక్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బానోతు విజయని పరామర్శించారు, తర్వాత 57వ డివిజన్లోని కనమర్లపూడి ఉపేందర్ ఇంటి వద్ద మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, నాయకులు ఈవి రమేష్, నున్న రవికుమార్, దొంగల సత్యనారాయణ, రంగా కిరణ్గుత్తా వెంకటేశ్వరరావు, నంబూరి రామలింగేశ్వరరావు, నలగట్టు ప్రవీణ్ కుమార్, నాయుడు రాఘవరావు, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయు లంతా ఐక్యతతో ముందుకు సాగలి

**ఆమనగల్లు,అక్టోబర్ 26,మన సాక్షి:**



టిడబ్ల్యూజేఎఫ్ సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమస్యలపై నిరంతరం పోరాడుతా మని ఆమనగల్లు బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ అన్నారు. ఆదివారము ఆమనగల్లు పట్టణ కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయు లకు అక్రిడీటేషన్స్ హెల్త్ కార్డు ఇండ్ల ప్లాట్ల కొరకై టిడబ్ల్యూజేఎఫ్ సాధించే వరకు పోరాడుతా మని అన్నారు. పాత్రికేయు లంతా ఐక్యతతో ముందుకు సాగి మనకు దక్కాల్సిన హక్కులు సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. అర్హులైన పాత్రికేయు లందరికి ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలు అందించేలా పాలకులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు మారిన పాత్రికేయులకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేసిన జర్నలిస్టు మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహాసభల ఆహ్వాన కమిటీ అధ్యక్షులు యూనుస్, టిడబ్లుజెఎఫ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి నరేష్, బ్లాక్ గౌరవ అధ్యక్షులు నర్సింహ్మ, ఉపాధ్యక్షులు చప్పిడి తిరుపతి, కోశాధికారి యాదగిరి, సంఘం సభ్యులు తూర్పు శ్రీను, ఆఫీజ్, శేఖర్, ఇమ్రాన్, ఖలీమ్, యాదగిరి, రామకృష్ణ, లు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థంగా 5కె ర్యాలీ

**టేక్మాల్అక్టోబర్ 26,మన సాక్షి:**



విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగ టేక్మాల్ మండల కేంద్రంలో ఆదివారం 5కిలోమీటర్ల మార్నింగ్ వాక్ నిర్వహించారు. టేక్మాల్ పోలీస్ స్టేషన్ వద్ద నుంచి ప్రారంభమైన మార్నింగ్ వాక్ గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా ఎల్లంపల్లి, టేక్మాల్ చౌరస్తా(జయశంకర్ సార్ చౌరస్తా) నుంచి పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళులు అర్పించారు. అనంతరం సీఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ, దేశ ప్రగతి, అంతర్గత భద్రతను కాపాడటంలో ఎంతో మంది పోలీసు సిబ్బంది తమ ప్రాణాలను అర్పించారని స్మరించారు. నక్సలైట్లు, మతపరమైన విభజన శక్తులు, మాదక ద్రవ్య నేరాలు, మహిళల భద్రత వంటి విభిన్న సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ సేవలందిస్తున్న పోలీసు సిబ్బంది త్యాగం దేశానికి ఆధారమని తెలిపారు. మండల పరిధిలో అసాంఘిక చర్యలకు తావు లేకుండా చూడాలని, ఎక్కడ ఎలాంటి ఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. సీఐ రేణుక రెడ్డి, ఎస్ఐ రాజేష్ లను నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. నాయకులు నిమ్మ రమేష్, కమ్మరి సిద్దయ్య, సిద్ధిరాములు, నాయికోటి భాస్కర్, రమేష్ నాయక్, చింత రవి, రాజేందర్, తదితరులు ఉన్నారు.

## లింబాద్రిగుట్ట జాతరకు భారీ బందోబస్త్



**భీంగల్, అక్టోబర్ 26,మన సాక్షి:**

లింబాద్రిగుట్ట జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు, అలాగే భారీ బందోబస్త్ చేస్తున్నట్టు భీంగల్ సీఐ సత్యనారాయణ వెల్లడించారు. లింబాద్రి గుట్టకు వెళ్ళాలి అంటే భీంగల్ - పురానిపేట్ -నుండి లింబాద్రిగుట్టకి వెళ్ళవచ్చని.. మరియు తిరుగు ప్రయాణం చేసేటప్పుడులింబాద్రిగుట్ట - పల్లికొండ - లింగాపూర్ - సిద్దపల్లి - గ్రామాల మీదుగా భీంగల్ వెళ్ళవచ్చని సీఐ తెలియజేసారు. పెద్ద వాహనాలు వెళ్ళాలి అంటే పల్లికొండ - పిప్రి - ముచ్కూర్ -బెజ్జోరా - నుండి భీంగల్ వెళ్ళవచ్చు అని భీంగల్ సీఐ అన్నారు. జిల్లాల నుండి మండలాల నుండి వచ్చే భక్తులు పోలీస్ వారికీ సహకరించలని కోరారు. గుట్టపైన కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని సీఐ తెలియజేసారు.

## అమ్మవారికి తూప్రాన్ డీఎస్పీ ప్రత్యేక పూజలు

**శివంపేట,అక్టోబర్ 26,మన సాక్షి:**



మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన శివంపేటలో ఎంతో ప్రతిష్టాత్మకంగా కొలువైన భగలాముఖి శక్తిపీఠం అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ను శివంపేట మాజీ సర్పంచ్ పి రమేష్ గుప్తా శాలువలతో ఘనంగా సన్మానించారు. అమ్మవారి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి శ్రీనివాస్ గౌడ్ నాయకులు తదితరులు ఉన్నారు

## స్వదేశీ వస్తువులే దేశాభివృద్ధికి మూలం

### చేనేత, వృత్తిదారుల ఉత్పత్తులు కొనడం దేశ సేవే.

**ఖమ్మం,జిల్లా అక్టోబర్ 26,మన సాక్షి :**



స్థానిక చేతివృత్తిదారులను ఆదుకోవడం ద్వారా స్వదేశీ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుందని బిజెపి జాతీయ నాయకుడు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఖమ్మం నగరంలోని మేదర బజార్ ప్రాంతాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తో కలసి సందర్శించి, చేతివృత్తిదారులు తయారు చేస్తున్న వెదురు ఉత్పత్తులను పరిశీలించారు. స్థానిక కళాకారులు కనికరపు విజయలక్ష్మి, నాగేశ్వర రావు తదితరులు తయారు చేసిన వెదురు బుట్టలు, అలంకార వస్తువులను స్వయంగా కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి అంటే కేవలం సాంకేతిక రంగం కాదు, ప్రతి వృత్తిదారుడి కృషి కూడా దేశ బలానికి మూలం. మనం చేతివృత్తిదారులు తయారు చేసిన వస్తువులు కొనుగోలు చేస్తే, వారికి ఆర్థిక చేయూత లభిస్తుంది. అంతేకాదు, దేశంలోని రూపాయి దేశంలోనే తిరుగుతుంది. ఇదే నిజమైన ఆత్మనిర్భర్ భారత్ మార్గం" అని తెలిపారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రతి భారతీయుడు స్వదేశీ వస్తువులనే వినియోగించాలి. ఇతర దేశాల ఉత్పత్తులపై ఆధారపడితే బంగ్లాదేశ్, నేపాల్, ఫిలిప్పీన్స్, పాకిస్తాన్‌లలో కనిపిస్తున్న రాజకీయ ఆర్థిక అస్థిరత మన దేశాన్నీ తాకవచ్చు" అని హెచ్చరించారు. అదేవిధంగా ప్రపంచం అనిశ్చితి గుండా వెళుతున్న సమయంలో, మన వ్యాపారులు 'మన దుకాణాలు స్వదేశీ వస్తువులకు మాత్రమే' అని ప్రతిజ్ఞ చేయాలి. మన మార్కెట్‌లో అమ్మే ప్రతి వస్తువు భారతీయుని చెమటతో తయారవుతుందనే నమ్మకంతో ఉండాలి. ప్రతి పౌరుడు తనకుతానే ప్రశ్నించుకోవాలి, నేను కొన్న వస్తువు ఒక భారతీయుడు తయారు చేసిందా? ఆలోచన మారితేనే దేశం మారుతుంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి డి. వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శులు నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయుడు రాఘవరావు, నాయకులు నున్న రవికుమార్, రంగా కిరణ్, గడిల నరేష్, పాలెపు రాము, ఏలూరి నాగేశ్వరరావు, రుద్ర ప్రదీప్, గుగ్గులోతు నాగేశ్వరరావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని విమర్శించడం మానుకోవాలి

**శివంపేట,అక్టోబర్ 26,మన సాక్షి:**



నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ప్రజాసేవ కోసం నిరంతరంగా రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుంటే మండల సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట రామిరెడ్డి ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డిలో విమర్శించడం మంచి పద్ధతి కాదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఫోటో కాల్ పాటించడంలో సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డిలు ప్రోటోకాల్ పాటించడం లేదని అన్నారు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి సమాచారం ఇవ్వకుండా వారి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం మంచి పద్ధతి కాదని ఈ సందర్భంగా మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్ పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సు ప్రజా సంక్షేమం కోసం ఎమ్మెల్యే కృషి చేస్తుంటే పూర్వలేకని ఆరపరం చేయడం మానుకోవాలని వారికి హితవ్ పలికారు. ఆయన వెంట డైరెక్టర్ యాదగౌడ్. నాయకులు బి రామా గౌడ్ లక్ష్మీ నరసయ్య తదితరులు ఉన్నారు

## మృతురాలి కుటుంబాన్ని ఆర్థిక సహాయం



**శివంపేట,అక్టోబర్ 26,మన సాక్షి:**

శివంపేట మండలంలోని కొంతనపల్లి గ్రామానికి చెందిన బుడిగే మల్లేష్ కూతురు బుడిగే రోజా మూడు రోజుల క్రితం మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి తన సొంత డబ్బులు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసి నా మండల సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. పేదల కోసం తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సభ్యులు తదితరులు ఉన్నారు.

## టాప్రా నూతన కమిటీ ఎన్నిక

### డివిజన్ అధ్యక్షులుగా సత్య నారాయణ

**మిర్యాలగూడ,అక్టోబర్ 26,మన సాక్షి:**




తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ మిర్యాలగూడ డివిజన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకు న్నారు. డివిజన్ అధ్యక్షుడుగా జీ. సత్య నారాయణ ఉపాధ్య క్షులుగా పి రామ వతారం, ఆర్ జ్ఞానేశ్వర్ రెడ్డి స్వరూప రాణి ప్రధాన కార్యదర్శిగా పులి కృష్ణమూర్తి సహాయ కార్యదర్శిగా ఎం లక్ష్మీనారాయణ పి మాధవరెడ్డి వై దుర్గారాణి కోశాధికారిగా కేశవులు కార్యవర్గ సభ్యులుగా ఈ వెంకటరమణారెడ్డి, ఇజాజ్ అహ్మద్, రామ్ చంద్రు, ఏం రేణుక, నాగువంచ నరసింహారావు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్య నారాయణ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు, ఆల్ పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. సంఘం బలోపేతానికి పాటు పడతానని చెప్పారు. తనను ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్సాహంగా సాగిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

### క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**జగిత్యాల, అక్టోబర్ 26,మన సాక్షి:**





జిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీం ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. ఆదివారం జిల్లా కేంద్రం లోని పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించారు. టాస్ గెలిచిన జిల్లా ప్రెస్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టి నిర్ణీత 12 ఓవర్లకు 90 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు నిర్ణీత ఓవర్లలో 91 పరుగులు చేసి విజయం సాధించింది. అనంతరం విజేత, రన్నర్ జట్టులకు ట్రోఫీ లను, జట్టు సభ్యులకు మెమెంటోలు, "బెస్ట్ బ్యాట్స్‌మన్", "బెస్ట్ బౌలర్", "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డులు ఎస్పీ అశోక్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ "పోలీసులు, మీడియా సమాజానికి రెండు ముఖ్యమైన వర్గాలు అని, మీడియా, పోలీసులు సమాజంలో ఒకే లక్ష్యంతో పనిచేస్తారన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని, నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపు తో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు , జగిత్యాల వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ( ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాస్ రావు, సంపూర్ణాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, మెట్పల్లి ప్రెస్ క్లబ్ కార్యదర్శి అజీజ్, మల్లారెడ్డి, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ సి.ఐ లు అనిల్ కుమార్ ,రామ్ నరసింహ రెడ్డి, సురేష్, రవి, కరుణాకర్, ఆర్ ఐ లు సైదులు, వేణు, ఎస్.ఐ లు, పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కమ్మ సంఘం వన భోజన మహోత్సవం

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 26,మన సాక్షి:**



ఆధ్యాత్మికత, ఐక్యతకు స్నేహభావాలకు కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ప్రతీకలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం నరేన్ గార్డెన్స్ లో పఠాన్ చెరువు, బిహెచ్ఈఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ ల కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్మ సంఘం 29 వ కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ, తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మన్నే సతీష్ కుమార్, టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నియోజకవర్గాల వ్యాప్తంగా కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్తీక మాస వనభోజన మహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు సభ్యుల మధ్య సోదర భావాలు పెంపొందుతాయన్నారు. కమ్మ సంఘం కుటుంబ సభ్యులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని, తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని, అన్ని విధాలుగా అందరికి అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చెరువు, బి. హెచ్. ఇ. ఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ కమ్మ సంఘం సభ్యులు డాక్టర్ లయన్ ఘట్టమనేని బాబు రావు, చంద్రమౌళి , కొల్లి వెంకటేశ్వర రావు, రావి పాపారావు, శివ కోటేశ్వరరావు, రాజా, సత్య , బిఎల్ వి . కుటుంబ రావు, అడుసుమిల్లి వెంకటేశ్వర రావు, పాల్గొన్నారు.

# నింబాచలానికి బ్రహ్మోత్సవ శోభ

తొలిపూజగా పెదంగంటి ఎల్లమ్మ తల్లికి సౌభాగ్య సారె సమర్పణ

నేటి నుంచి లింబాద్రిగుట్ట బ్రహ్మోత్సవాలు

భక్తుల కొంగు బంగారం లక్ష్మీనారసింహుడు





**భీంగల్, అక్టోబర్ 26,మన సాక్షి:**

గౌతమీ (గోదావరి) నదికి దక్షిణ దిశగా రెండు యోజనాల దూరంలో ఉన్న శ్రీ లక్ష్మీనారసింహుడి దివ్యక్షేత్రం నింబాచలంగా విలసిల్లుతున్నది. దట్టమైన వేప చెట్లతో నిండి ఉండడంతో ఈ గుట్టకు నింబాచలంగా పేరు వచ్చినట్లు చరిత్ర. భీంగల్ మండల పరిధిలోని ఈ పుణ్యక్షేత్రం కాలక్రమేణా లింబాద్రిగుట్టగా ప్రసిద్ధి చెందింది. భక్తుల కొంగుబంగారంగా అలరారుతున్న స్వామివారి బ్రహోత్సవాలు నేటి సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఏటా కార్తీక మాసంలో నిర్వహించే ఈ వేడుకల కోసం ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. స్వామి వారి నిత్య కైంకర్యాలతోపాటు బ్రహ్మోత్సవాలను నంబి వంశస్థులు నిర్వహించడం ఆనవాయితీ. ఆలయ ధర్మకర్తగా నంబి లింబాద్రి వ్యవహరిస్తున్నారు.

**తొలి పూజాగా పెద్దంగంటి ఎల్లమ్మ కు సౌభాగ్య సారె సమర్పణ:**

భీంగల్ మండలం లింబాద్రి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటిగా క్షేత్ర పురాణం లో శ్రీ స్వామి వారి ఆజ్ఞ ప్రకారం భీంగల్ గ్రామదేవత అయిన శ్రీ పెద్దంగంటి ఎల్లమ్మ తల్లి కి శ్రీ వారి ఆలయం తరపున సౌభాగ్య సారె సమర్పణ.

శ్రీ నింబాద్రి లక్ష్మీ నృసింహస్వామి వారి నిత్య బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దక్షిణ బద్రిగా పిలవబడే శ్రీ నింబాచల లక్ష్మీ నరసింహ క్షేత్రానికి క్షేత్ర పాలకురాలుగా ఉన్నటువంటి శ్రీ పెద్ద వేముగంటి (బడా భీంగల్) ఎల్లమ్మ తల్లికి నింబాచాల క్షేత్రం వారు తొలి పూజను ఆదివారం నిర్వహించడం జరిగింది....ఎంతో మహిమ కలిగిన పెద్దంగంటి ఎల్లమ్మ క్షేత్రం.... లక్ష్మీనరసింహస్వామి దేవుడు గుట్ట ఎక్కే ముందు, జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహించే ముందు తొలి పూజగా పెదంగంటి (బడా భీంగల్)ఎల్లమ్మ తల్లి కి శ్రీ నింబాచాల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం వారు నిర్వహించడం అనాదిగా, అనావాయితిగా వస్తుంది, అంతేకాకుండా, లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న వాళ్ళందరూ బడా భీంగల్ గ్రామంలో కొలువై ఉన్న పెదంగంటి ఎల్లమ్మ తల్లిని దర్శించుకోవాలని అనాదిగా, అనవహితిగా వస్తుంది. ఈరోజు బడా భీంగల్ గ్రామ ప్రజలు వారిని సాధర దప్పులతో, మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.. శ్రీ నింబాచాల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు,జాతర ఘనంగా జరిగేలా చూడాలని మా గ్రామ ప్రజలంతా అమ్మవారిని వేడుకోవడం జరిగింది గ్రామ ప్రజలు, వీడీసీ సభ్యులు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు, గ్రామ మహిళలు, ప్రజలు పాల్గొనడం జరిగింది...

**స్వామి వారి బ్రహ్మోత్సవాలు:**

స్వామి వారి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 27 వ తేది నుండి నవంబర్ 07 వరకు జరుగుతాయి. అక్టోబర్ 27 అనగా సోమవారం స్వామి వారు కొండపైకి చేరుకుంటారు. దీంతో బ్రహ్మో త్సవాలు ప్రారంభం అవుతాయి.

## భూ వివాదం..సీసీ కెమెరా ధ్వంసం..! కేసు నమోదు

**రామసముద్రం,అక్టోబర్ 26,మన సాక్షి:**



మండలం ఎర్రనేలపల్లి గ్రామంలో భూవివాదం వివాదాస్పదంగా మారింది. ఈ క్రమంలో గ్రామానికి చెందిన జె. సురేంద్రరాజు తమ పొలం సరిహద్దులో ఏర్పాటు చేసిన సోలార్ పైప్ వద్ద సీసీ కెమెరాను పొడవాటి కట్టెతో పగులగొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటన సీసీ కెమెరాలో రికార్డయినట్లు ఫిర్యాదుదారిణి బత్తుల లలిత పోలీసులకు తెలిపారు. ఆమె భర్త చలపతితో కలిసి ఘటన స్థలానికి వెళ్లి అనంతరం రామసముద్రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## గ్రామాభివృద్ధికి సిరిపురం యువత కార్యాచరణ



**నడిగూడెం 26,మన సాక్షి:**

నడిగూడెం మండలంలోని సిరిపురం గ్రామాభివృద్ధికి యువకులు ఏకమై ఆదివారం కమిటీని ఏర్పాటు చేసి, కార్యాచరణను ప్రకటించారు. గ్రంథాలయం ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, కోతులు-కుక్కల బెడద నివారణ, బెల్టు షాపుల మూసివేతకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో కె. నాగరాజు, కె. రమేష్, డి. జగదీష్, కొరివీరయ్య, ఉర్దండ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కు ఎమ్మెల్యే పరామర్శ



**వెల్దండ,అక్టోబర్ 26,మన సాక్షి:**

నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోని పెల్లి గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి కాలికి గాయమై ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్, మూడావత్ హరికిషన్, నారాయణ పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోరాటానికి బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు

**నాచారం,అక్టోబర్ 26,మన సాక్షి:**



సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా గత ప్రభుత్వం ప్రైవేట్ కళాశాలలను ఇబ్బందులకు గురిచేసిందని అదే పద్ధతిని ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విడతల వారీగా దసరాకు ముందు ఫీజు బకాయిలు లు విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఇంతవరకు హామీ హామీగానే మిగిలిపోయింది గాని విద్యార్థులకు నయా పైసా ఇవ్వ లేదన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కోసం ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు చేసే వాటికి బీసీ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని లింగంగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నేత గూడూరు భాస్కర్ ఉన్నారు

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**తూప్రాన్, అక్టోబర్ 26,మన సాక్షి :**



భవనానికి పెయింటింగ్ వేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి చెందిన ఘటన తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్ రోడ్డులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం తూప్రాన్ పట్టణంలోని దేవి గార్డెన్ సమీపంలో నిర్మాణం లో ఉన్న ఇంటికి చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన కంచర్ల సతీష్ గౌడ్(42) పెయింటింగ్ వేస్తుండగా భవనానికి పక్కనే ఉన్న విద్యుత్ తీగలు తాకడం తో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు భవనం యజమానులు చికిత్స నిమిత్తం గాంధీ అస్పత్రి కి తరలించగా అప్పటికే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బంధువులు, గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకొని ఆందోళనలకు దిగారు. భవన యజమాని నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. విద్యుత్ షాక్ గురై ఇక్కడే చనిపోతే తప్పించుకోవడానికి చికిత్స పేరుతొ నాటకాలు ఆడుతున్నారని అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన కు దిగుతామని హెచ్చరించారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో 4.15 కిలోల డ్రగ్స్ పట్టివేత



హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో డ్రగ్స్ భారీగా పట్టుబడ్డాయి. మొత్తం 4.15 కిలోల హైడ్రో పోనిక్స్ గంజాయిని పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికురాలి నుంచి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. దీని విలువ రూ.4.15 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. ప్రత్యేకంగా తయారు చేసిన సూట్‌కేసు రహస్య పొరలో డ్రగ్స్ ప్యాకెట్లు లభ్యమైనట్లు తెలిపారు.

## ట్రావెల్స్ బస్సు ప్రమాదంతో ఆర్టీసీ బస్సులకు పెరిగిన డిమాండ్

**విజయవాడ:** కర్నూలు వద్ద వేమూరి కావేరి బస్సు దగ్ధం దుర్ఘటన దృష్ట్యా ప్రమాదాల నివారణ కోసం ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై రాష్ట్రవ్యాప్తంగా రవాణాశాఖ తనిఖీలు కొనసాగుతున్నాయి. గతంలో బస్సులు గమ్య స్థానాలకు వచ్చాక తనిఖీ చేస్తుండగా.. ఆర్టీఏ అధికారులు రూటు మార్చారు. బస్సులు బయలు దేరే ముందే రోడ్లపై పలు చోట్ల తనిఖీలు చేస్తున్నారు. తనిఖీల్లో పట్టుబడతామనే ఆందోళనతో పలువురు ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు బస్సులను రోడ్డెక్కించడం లేదు. రెండు రోజులుగా వందలాది ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను పార్కింగ్ ప్రాంతాలకే పరిమితం చేశారు.

కొన్ని ట్రావెల్స్ బస్సులు మాత్రమే నడుస్తున్నా.. వాటిలో ప్రయాణించేందుకు ప్రయాణికులు జంకుతున్నారు. కర్నూలు వద్ద బస్సు ప్రమాద దుర్ఘటనతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాల వైపు వెళ్లడం లేదు. ఫలితంగా ఆన్‌లైన్ రిజర్వేషన్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల సీట్లన్నీ ఖాళీగా కనిపించాయి. హైదరాబాద్ సహా పలు ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు రద్దీగా మారాయి. ప్రయాణికులతో విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ కిటకిటలాడింది. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే 200కు పైగా బస్సు సర్వీసుల్లో సీట్లన్నీ నిండిపోయాయి. దీంతో పలు ప్రాంతాలకు అదనపు సర్వీసులు ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు.

## వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలి

హక్కుల కోసం పెన్షనర్లు పోరాటం చేయాలి

డివిజన్ మహాసభలో ఎల్.అరుణ



**మిర్యాలగూడ,అక్టోబర్ 26, మన సాక్షి:**

పెన్షనర్లకు అన్యాయం చేసే వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. అరుణ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ భవనంలో ఆ సంఘం డివిజన్ మహాసభ డివిజన్ అధ్యక్షులు జి. సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026 జనవరి 1 నుంచి కేంద్ర ప్రభుత్వం పాత పెన్షన్ దారులకు బెనిఫిట్స్ ఇవ్వకుండా కొత్తగా రిటైర్మెంట్ అయిన వారికి మాత్రమే బెనిఫిట్ ఇస్తామని వ్యాలిడేషన్ చట్టాన్ని తీసుకొచ్చారని చెప్పారు. ఈ చట్టం వల్ల పాత పెన్షన్ దారులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.

వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈపీఎస్ పెన్షన్ దారులకు కనీస వేతనం 9వేలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ యాక్ట్ మే 2025ను కేంద్రం వెంటనే రద్దు చేయాలన్నారు. ఈపీఎస్ పెన్షన్ దారులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. గ్రాడ్ డ్యూటీని కేంద్రం చెల్లిస్తున్న మాదిరిగా 20 లక్షలు చెల్లించాలని సూచించారు. సివిపి మినహాయింపులను 12 సంవత్సరాలకు కుదించాలన్నారు. 398 వేతనంతో పనిచేసిన టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్ ఇచ్చి పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ఈ కుబేర్ లో పెండింగ్ బిల్లులను చెల్లించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలకు పరిష్కారం కోసం భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు ఐక్యంగా ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్ చంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వాడపల్లి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు పరిమి రామ అవతారం, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జి రామచంద్రరావు, లక్ష్మీనారాయణ, రమణారెడ్డి, సత్యనారాయణ రావు, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ సీజ్.. విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 26,మన సాక్షి:**

శేరిలింగంపల్లిలోని శ్రీ చైతన్య స్కూల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు అకస్మాత్తుగా సీజ్ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆగ్రహం చెలరేగింది. వారం రోజులుగా పాఠశాల మూసివేయబడటంతో వెయ్యి మందికి పైగా విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో స్కూల్‌ను మూసివేయడం పిల్లల భవిష్యత్తుతో ఆటలు ఆడటమే అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. వారి వాదన ప్రకారం ఈ భవనం తొమ్మిది సంవత్సరాలుగా అదే ప్రాంగణంలో పాఠశాలగా నడుస్తోంది. ఇంతకాలం ఎటువంటి అభ్యంతరాలు లేకుండా కొనసాగుతుండగా ఒక్కసారిగా సీజ్ చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. "భవనంలో లోపాలున్నాయని చెప్పి సీజ్ చేస్తే, శేరిలింగంపల్లిలోని 90 శాతం ప్రైవేట్ స్కూల్స్ కూడా మూసివేయాల్సిందే కదా? మరి ఎందుకు ఒక్క శ్రీ చైతన్య స్కూల్‌నే టార్గెట్ చేస్తున్నారు?" అని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. "సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి చెప్పాలి ం ఈ నిర్ణయం మీదె అయితే ఆధారం ఏమిటి? లేకపోతే పూర్తి సమాచారం లేకుండానే సంతకం చేశారా? పిల్లల చదువులు ఆగిపోతే బాధ్యత ఎవరిది?" అని వారు ప్రశ్నించారు. అకాడమిక్ ఇయర్ మధ్యలో స్కూల్‌ను సీజ్ చేయడం పరిపాలనా నిర్లక్ష్యం కాదు, నేరమని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "భవనంలో లోపాలు ఉన్నా వేసవి సెలవుల్లో సరిచేయమని సూచించవచ్చు. కానీ ఇప్పుడు ఈ సమయానికి సీజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు రోడ్డుపాలవుతోందిఅని పేర్కొన్నారు. ఇలా విద్యార్థులపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే అధికారులను క్షమించం. సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి వెంటనే జోక్యం చేసుకుని సీజ్ ఆర్డర్‌ను రద్దు చేయాలి. లేకపోతే తల్లిదండ్రులం అందరం ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాం" అని హెచ్చరించారు. సీజ్ ఆదేశాలను వెంటనే ఉపసంహరించి, తరగతులు తక్షణమే పునఃప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి, తల్లిదండ్రులతో చర్చించి సమయానుకూల పరిష్కారం చూపాలని కోరారు.

## సొంత డబ్బుతో రోడ్డుకు మరమ్మతులు



**వెల్దండ,అక్టోబర్ 26,మన సాక్షి:**

వెల్దండ మండల పరిధిలోని సిలోన్ బండ తండా మున్నా సాద్ మహారాజ్ గుడికి వెళ్లే రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా ధ్వంసమైంది. ఈ విషయాన్ని గ్రామ యువకులు అల్లం తోట బావి తండా మాజీ సర్పంచ్ అరుణ్ నాయక్ తెలుపగా వారు తక్షణమే స్పందించి మున్నా సాద్ మహారాజ్ దారికి అలాగే పోచమ్మ తండాకు వెళ్లే రోడ్డుకు రూ. 40 వేల రూపాయల ఖర్చులతో మరమ్మతులు చేయించారని సిలోన్ బండ బండ తండ గ్రామస్తులు తెలిపారు . ఆ తాండవాసులు, గ్రామ పెద్దలు ,యువకులు అరుణ్ నాయక్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రమేష్ రాథోడ్, చంద్రు రాథోడ్, రామ్లాల్ రాథో, సురేష్ రాథోడ్, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# తినకుండా ఎక్సర్‌సైజ్ చేయాలా..





వర్కౌట్‌కి ముందు తేలికపాటి ఫుడ్ తినాలి. అవి నట్స్, గ్రెయిన్స్, ఏవైనా పండ్లు ఇలా తింటే పోషకాలు నిండి మీకు హెల్ప్ అవుతు ంది. బరువు తగ్గాలను కుంటే.. మీరు బరువు తగ్గాలని వర్కౌట్ చేయాలనుకుంటే తక్కువ ఎఫెక్ట్‌తో ఉన్న వర్కౌట్ చేయండి. అదే విధంగా హైడ్రేటెడ్‌గా ఉండాలి. కాబట్టి, మీరు వర్కౌట్ కి ముందు, చేసేట ప్పుడు, తర్వాత నీరు తాగడం మంచిది. వర్కౌట్ తర్వాత.. కండరాల బలానికి, గ్లైకోజెన్ నిల్వలు తిరిగి పొందేందుకు ప్రోటీన్, కార్బోహైడ్రే ట్స్ ఎక్కువగా ఉన్న పోషకాహారం తీసుకోండి. బరువు తగ్గడానికి ఖాళీ కడుపుతో వర్కౌట్ చేయడం ఒక్కటే మార్గమని, ఇది మీకు ఇబ్బందిగా అనిపిస్తే హాయిగా ఏదైనా తిని వర్కౌట్ చేయడం మంచిది.

చాలా మంది ఉదయాన్నే ఖాళీ కడుపుతో వర్కౌట్ చేస్తారు. మహా అయితే నీటిని మాత్రమే తీసుకుంటారు. ఇలా చేయడం మంచిదేనా తెలుసుకోండి. వర్కౌట్ చేయడం మంచిది. కానీ, అది ఎప్పుడు చేయాలి. ఎలా చేయాలనేది తెలిసి ఉండాలి. ఉదయాన్నే ఎక్కువ మంది పరగడపున వర్కౌట్ చేస్తారు. రాత్రి నుంచి ఏం తినకుండా దాదాపు 10 నుంచి 14గంటల తర్వాత వర్కౌట్ చేస్తారు. దీనినే ఫాస్టెడ్ వర్కౌట్ అంటారు. మరికొంతమంది బ్రేక్‌ఫాస్ట్ చేసి వర్కౌట్ చేస్తారు. ఇందులో ఏది మంచిదో తెలుసుకోండి.

ఖాళీ కడుపుతో.. ఏం తినకుండా వర్కౌట్ చేస్తే బాడీలోని కొలెస్ట్రాల్ తగ్గుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ, ఇది శరీరం స్పందించే తీరుపై ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా పనిచేస్తుంది.

తినకుండా వర్కౌట్.. ఏం తినకుండా వర్కౌట్ చేసినప్పుడు ఇన్సులిన్ స్థాయిలు సాధారణంగా తక్కువగా ఉంటాయి. ఇది మీ బాడీని శక్తి కోసం నిల్వ చేసి కొవ్వుని కరిగించే ప్రయత్నం చేస్తుంది. ఇది బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. కొన్ని అధ్యయనాలు వర్కౌట్స్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయని సూచిస్తున్నాయి. చాలా మంది బ్రేక్‌ఫాస్ట్ చేయడం కంటే ముందుగానే ఖాళీ కడుపుతో వర్కౌట్ చేస్తే తేలిగ్గా, ఈజీగా వర్కౌట్ చేయొచ్చు అని అనుకుంటారు.

శక్తి తగ్గుతుంది.. పరగడుపున వర్కౌట్ చేస్తే కొంతమందికి శక్తి తగ్గుతుంది. ఇది వర్కౌట్ సరిగ్గా చేయకుండా అడ్డుకుంటుంది. ఖాళీ కడుపుతో చేస్తే ఎక్కువ ఎఫర్ట్‌తో చేసే వర్కౌట్స్ చేయడం కుదరదు. ఇది మీరు కూడా అనుభవించే ఉంటారు. కొద్దిగా తిని.. ఖాళీ కడుపుతో వర్కౌట్ చేయడం కొంతమంది కి నచ్చొచ్చు. కొంతమందికి నచ్చకపోవచ్చు. అలాంటప్పుడు మీరు

## పడుకునే ముందు వాము నీటిని తాగితే...

వామును చాలా మంది వంటల్లో ఎక్కువగా వాడతారు. కొంతమందికి వీటిలోని గొప్ప గుణాలు తెలుసు కాబట్టి, వీటిని అనేక సమస్యల్ని దూరం చేసేందుకు వాడతారు. వీటిని రోజువారీ మన ఆహారంలో కూడా తీసుకోవచ్చు. రాత్రి పడుకునే ముందు వాముని తీసుకుంటే చాలా లాభాలు ఉన్నాయి. మరి ఎలా తీసుకోవాలి, తీసుకుంటే ఏమేం లాభాలు ఉన్నాయో పూర్తి వివరాలు తెలుసుకోండి. పంటి నొప్పి.. అదే విధంగా వాము వాటర్ పంటి నొప్పిని తగ్గిస్తుంది. ఇందుకోసం వాము పొడిని ఆలివ్ ఆయిల్ కొద్దిగా, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే పంటి నొప్పి తగ్గడమే కాకుండా నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. దీంతో పాటు నోటి పరిశుభ్రతలో కూడా హెల్ప్ చేస్తుంది.

పీరియడ్స్ నొప్పి.. అదే విధంగా వాము నీటిని తాగడం వల్ల మహిళలకి పీరియడ్స్ టైమ్‌లో వచ్చే తిమ్మిర్లు, కడుపు నొప్పి దూరమవుతుంది. పొత్తి కడుపు కూడా చాలా వరకూ తగ్గుతుంది. కాబట్టి, ఈ వాటర్‌ని తాగడం మంచిది. బరువు తగ్గడం.. ఇలా రాత్రి పడుకునే ముందు వాము నీటిని తాగడం వల్ల బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం పొడినైనా వాడొచ్చు. లేదా వాముని డైరెక్ట్‌గా

తీసుకోవచ్చు. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచండి. దీనిని ఫిల్టర్ చేసి తాగాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే బరువు కూడా తగ్గుతారు. రాత్రి పడుకునే ముందు ఇలా



గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. రాత్రి వాముని పడుకునే ముందు తీసుకోవాలి. ఇందు లో ముందుగా వాముని పొడిలా చేయాలి. తర్వాత ఆ వాముని టీ

స్పూన్ కంటే కాస్తా తక్కువ పరిమాణం లో గోరువెచ్చని నీటిలో కలపాలి.

# లంగ్స్ ప్రాబ్లమ్స్ రాకుండా...

ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం సందర్భంగా ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి. ఎలాంటి సమస్యలు వస్తాయి. వీటిని ఎలా గుర్తించాలి. ఇలాంటి పూర్తి వివరాలన్నీ డా. శ్రీనివాసన్ (వి. కన్సల్టెంట్ అండ్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్, గ్లెనెగల్స్ హెల్త్ సిటీ) ఏం చెబుతున్నారో చూద్దాం. దీని వల్ల ఊపిరితిత్తులని ముందునుంచి కాపాడుకోవచ్చు.

ఊపిరితిత్తుల పనితీరు.. ఊపిరితీసుకోకుండా బ్రతకడం చాలా కష్టం. ఊపిరి పీల్చుకోవడానికి, వదులడానికి ఊపిరితిత్తులు చాలా ముఖ్యం. అయితే, కొన్ని సమస్యలు ఊపిరితిత్తుల పనితీరుకి అడ్డుపడతాయి. అవి



ఆస్తమా, టీబీ, క్షయ, అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, స్లీప్ ఆప్నియా, న్యూ మోనియా ఇన్‌ఫెక్షన్, శ్వాస ఆడకపోవడం, రెస్ట్ లేకపోవడం, అలసట వంటివి ఉంటాయి. చాలా సందర్భాల్లో ఇన్ఫెక్షన్ అనేది గాలితో వస్తుంది. గాలిని పీలుస్తారు. క్రమంగా ఊపిరితిత్తులపై ఎఫెక్ట్ పడి న్యూమోనియా వస్తుంది.

ఎప్పుడు సమస్య.. సమస్య రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. ధూమపానం, కాలుష్యం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అన్ని దేశాల్లో ప్రజలను ప్రభావితం చేస్తాయి. అయితే, అవగాహన లేకపోవడం, సరైన లైఫ్‌స్టైల్ లేకపోవడం, వాయు కాలుష్యం, కెమికల్స్, సరిగ్గా లేని వాతావరణంలో ఉండడం,



ధూమానం, వాయుకాలుష్యం , వాతావరణం మార్పుల కారణంగా ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయి. వీటి నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో తెలుసుకోండి.

పొల్యూషన్ కంట్రోల్.. లంగ్స్ హెల్దీగా ఉండేందుకు పొల్యూషన్‌కి దూరంగా ఉండాలి. పర్యావరణం పరిశుభ్రంగా ఉంటేనే మనం, మన లంగ్స్‌ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, లంగ్స్ ద్వారా శ్వాస బాడీలోకి వెళ్తుంది. ఊపిరితిత్తులు ఏం చేస్తాయంటే బయటి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేసి లోపలికి పంపడం, కానీ, కొన్ని కంటికి కనిపించని కారకాలు లోపలికి వెళ్ళినప్పుడు సమస్యలు మొదలవుతాయి. ముఖ్యంగా ఫ్యాక్టరీస్ నుంచి వచ్చే కెమికల్స్ విషయంలో కొన్ని చట్టాలు ఉన్నా, వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలి.

ఇంట్లో ఏం చేయొచ్చు.. అదే విధంగా ఇంట్లోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అలర్జీ, దుమ్ము, శిలీంధ్రాలు పెరగకుండా చూసుకోవాలి. అందుకోసం ఇంటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలి. దోమలు లేకుండా చూసుకోవాలి. వీటికోసం కెమికల్స్ రాసిన లిక్విడ్స్ వాడాల్సిన అవసరం లేదు. నేచురల్‌గా దూరం చేయండి. వీటితో పాటు ఇంట్లోనూ మంచి స్మెల్ రావడం కోసం రకరకాల ఫ్రెషనర్స్, ఫ్లోర్ క్లీనింగ్ లిక్విడ్స్ వాడతారు. ఇవి కూడా నేచురల్‌వి అయితే మంచిది.

ట్రీట్‌మెంట్.. ఈ సమస్యని ముందుగానే గుర్తించాలి. ఎక్కువ రోజులు అయితే, బాడీ మొత్తం ఈ సమస్య పాకుతుంది. అందుకే ముందు నుంచే ఈ సమస్య రాకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. పొగత్రాగడం తగ్గించాలి. పొగాకుకి దూరంగా ఉండాలి. హెల్దీ వెయిట్ మెంటెయిన్ చేయాలి. దీనికోసం వర్కౌట్ చేయాలి. బరువు తగ్గించాలి. బరువు పెరగడం స్లీప్ ఆప్నియా కు కారణమవుతుంది. ఏదైనా వర్కౌట్ చేయడం అలవాటు చేసుకోండి.

కాలుష్యానికి దూరంగా ఉండండి ఇంట్లో అలర్జీలు, దుమ్ము, శిలీంధ్రాల అభివృద్ధిని తగ్గించండి. న్యూమోనియా వ్యాక్సినేషన్ తీసుకోండి. ప్రతి సంవత్సరం కూడా సెప్టెంబర్ నుండి డిసెంబర్ టైమ్‌లో కచ్చితంగా వ్యాక్సిన్స్ ఇస్తారు. నిపుణుల సలహాతో వీటిని తీసుకోవచ్చు. వీటి కారణంగా ఫ్యూచర్‌లో వచ్చే సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. కాబట్టి, ముందు నుంచి ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. పొల్యూషన్ కంట్రోల్.. లంగ్స్ హెల్దీగా ఉండేందుకు పొల్యూషన్‌కి దూరంగా ఉండాలి. పర్యావరణం పరిశుభ్రంగా ఉంటేనే మనం, మన లంగ్స్‌ని కాపాడుకోవచ్చు.







ఎందుకంటే, లంగ్స్ ద్వారా శ్వాస బాడీలోకి వెళుతుంది. ఊపిరితిత్తులు ఏం చేస్తాయంటే బయటి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేసి లోపలికి పంపడం, కానీ, కొన్ని కంటికి కనిపించని కారకాలు లోపలికి వెళ్ళినప్పుడు సమస్యలు మొదలవుతాయి.



# శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. 'ఉప్పెన' ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎలాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు.

# ఓటిటిలోకి 31న వస్తోన్న కొత్తలోక

చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాసింది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిందీ సినిమా. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని అభిమానులు ఎదురుచూశారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ జియో హాట్‌స్టార్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 31 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. తెలుగు, మలయాళం, తమిళ, హిందీతో పాటు బెంగాలీ, మరాఠీలలోనూ ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. చంద్ర అలియాస్ నీలి (కల్యాణి ప్రియదర్శన్) అతీంద్రియ శక్తులు కలిగి ఉంటుంది. ఒక మిషన్‌లో ఆమె త్రుటిలో శత్రువుల నుంచి తప్పించుకుంటుంది. దీంతో చంద్ర స్వీడన్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి తన గురించి ఎవరికీ తెలియకుండా ఒక కేఫ్‌లో పనిచేస్తూ ఉంటుంది. ఆమె పక్కింట్లో ఉండే సన్నీ (నస్లేన్) ఆమెతో స్నేహం పెంచుకుంటాడు. మరోవైపు ఇన్‌స్పెక్టర్ నాచియప్ప గౌడ (శాండి మాస్టర్), అతడి బాస్ మానవ అవయవాల అక్రమ రవాణా చేస్తుంటారు. అనుకోకుండా తారసపడిన చంద్రపై నాచియప్పకు అనుమానం కలుగుతుంది. మరి ఆ తర్వాత అతడు ఏం చేశాడు? అసలు చంద్ర ఎవరు..? ఆమెను చూసి సన్నీ ఎందుకు అంతగా భయపడ్డాడు? అనేది చిత్ర కథ.ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్లకు పైగా వసూలు చేసింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది.



# రాజమౌళి-మహేశ్ బాబుల మూవీ



మ్యూజిక్ సెషన్ మొదలయ్యిందన్న కాలభైరవ ఎస్ఎస్ఎంబి 29 ప్రస్తుతం భారతీయ సినీ ఇండస్ట్రీలో క్రేజీ ప్రాజెక్ట్. మహేశ్‌బాబు కథానాయకుడిగా అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీకి సంబంధించి ఎప్పుడెప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు కాల భైరవ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆయన స్వరాలు సమకూర్చిన 'మోగ్లీ' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించి అప్‌డేట్‌ను ఇచ్చారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి సంగీత కార్యక్రమాలు మొదలైనట్లు తెలిపారు. నాన్నగారి సినిమాల్లో వర్క్ ఉంటే, కచ్చితంగా చెబుతారు. ముఖ్యంగా రికార్డింగ్ సెషన్స్‌కు వెళ్తా. ఎస్ఎస్ఎంబి 29కు సంబంధించి కూడా మ్యూజిక్ పనులు ఇటీవల మొదలయ్యాయి. నేను కూడా అందులో భాగమయ్యా అని అన్నారు. దీంతో మహేశ్ అభిమానులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ మూవీకి సంబంధించి అసలైన అప్‌డేట్ నవంబరులో రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టైటిల్‌ను వెల్లడించడంతో పాటు, ఓ వీడియోను కూడా విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులను కూడా పూర్తి చేశారట. హైదరాబాద్ వేదికగా ప్రెస్‌మీట్ లేదా ఈవెంట్‌ను నిర్వహించి వీడియోను విడుదల చేయనున్నారు. అప్పుడే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం అనువైన వేదిక కోసం చిత్ర బృందం శోధన మొదలు పెట్టింది. నెలాఖరులోగా దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. వారణాశి నేపథ్యంగా సాగే కథతో రాజమౌళి దీన్ని తీర్చిదిద్దుతున్నారు.



# బాలయ్యతో గోపీచంద్ మలినేని మూవీ

**నవంబర్ 7న పూజా కార్యక్రమాలతో మొదలు**

బాలయ్యకు వీరసింహ రెడ్డి వంటి సూపర్ హిట్ సినిమాను అందించిన గోపీచంద్ మలినేనితో మరో సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. రాయలసీమ నేపథ్యంలో వీరసింహ రెడ్డితో సూపర్ హిట్ ఇచ్చిన గోపీచంద్ మలినేని ఈ సారి సరికొత్త ప్రయోగానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాపై ఇప్పటి నుండి అభిమానుల్లో అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఈ పవర్ఫుల్ కాంబోను అత్యంత భారీ బ్జడెట్ పై వృద్ధి సినిమాస్ బ్యానర్ లో సతీష్ కిలారు నిర్మించనున్నారు. ఎన్‌బికె111 టైటిల్ తో తెరకెక్కుస్తున్న ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది. నవంబరు 7 తారీఖున ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నారు. మాస్ యాక్షన్ అంశాలతో పాటు సినిమా రెండు వేరు వేరు కాలాలకు చెందిన హిస్టారికల్ స్టోరీ అని చరిత్రను.. వర్తమానాన్ని ముడిపెడుతూ ఎపిక్ స్టోరీని రెడీ చేసినట్టు తెలుస్తోంది. ఒకరకంగా టైమ్ ట్రావెల్ లాంటి కథలా ఉంటుందని బాలయ్యను మునుపెన్నడు చూడని విధంగా పవర్ఫుల్ గా ఉండబోతుందట అందుకు తగ్గట్టే దర్శకుడు కొన్ని రోజుల క్రితం మొరాకోలో అనౌన్స్‌మెంట్ షూటింగ్ కూడా ఫినిష్ చేసాడు దర్శకుడు గోపీచంద్. టెక్నికల్ టీమ్ విషయంలోను ఈ సారి ఎక్కడ కంప్రమైజ్ కావడం లేదు మేకర్స్. ఈ సినిమాకు సీనిమాటోగ్రాఫర్ గా కాంతార కు పని చేసిన అర్వింద్ కశ్యప్ ను తీసుకున్నారు. ఇక సంగీత దర్శకుడిగా బాలయ్య ఆస్థాన వాయిద్యుడు తమన్ వర్క్ చేయబోతున్నారు. బాలయ్య కెరీర్ లో ఈ సినిమా బెస్ట్ వర్క్ ఫిల్మ్ అవుతుందని ఈ చిత్ర కథ తెలిసిన కొందరు టాలీవుడ్ సిర్కిల్స్ లో చెప్పుకుంటున్నారు.

# ఓటిటిలోకి వచ్చేస్తున్న ఇడ్లికొట్టు




ధనుష్ , నిత్యా మేనన్ జంటగా నటించిన చిత్రం 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబరు 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తన వ్యక్తిత్వం కోసం ఉద్యోగాన్ని వదిలి.. తండ్రి వారసత్వంగా ఇడ్లీ కొట్టు నడిపే సాధారణ వ్యక్తి పాత్రలో ధనుష్ కనిపించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందడం, విజయవంతమైన 'తిరు' తర్వాత ధనుష్, నిత్యామేనన్ కలిసి నటించడంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే, ఆ స్థాయి వినోదాన్ని మాత్రం అందించలేకపోయింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. అక్టోబరు 29వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ పోస్టర్‌ను పంచుకుంది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా?శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది?మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి?మీరాతో అతని పెళ్లి జరిగిందా? అన్నది చిత్ర కథ.




# నవంబర్5న రాజాసాహెబ్ ఫస్ట్ సింగిల్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన రాజాసాబ్ ఫస్ట్ గ్లిమ్స్, ట్రైలర్ కు భారీ స్పందన వచ్చింది. రెబల్ స్టార్ బర్త్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని సంగీత దర్శకుడు తమన్ ఆ మధ్య హింట్ ఇచ్చాడు కానీ ఎటువంటి అప్డేట్ ఇవ్వకుండా జస్ట్ పోస్టర్ తో సరిపెట్టారు మేకర్స్. దాంతో ఫ్యాన్స్ కాస్త డిజప్పోయింట్ అయ్యారు. కనీసం ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఎప్పుడు ఉంటుందని డేట్ కూడా చెప్పలేదని సోషల్ మీడియాలో కామెంట్స్ చేసారు. తాజాగా పీపుల్స్ మీడియా నిర్మించిన మరో సినిమా మోగ్లీ ఫస్ట్ సింగిల్ లాంచ్ లో నిర్మాత విశ్వప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ' రాజసాబ్ ఫస్ట్ సింగిల్ ను నవంబరు 5న రిలీజ్ చేస్తాము. అలాగే జనవరి 9న వరల్డ్ వైడ్ గా సినిమా రిలీజ్ అవుతుంది. రిలీజ్ కు ముందు రాజాసాబ్ సెకండ్ ట్రైలర్ ను రిలీజ్ చేస్తాం' అని అన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.